

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

08 పేజీలు | ఆదివారం 29 అక్టోబర్ 2023 | www.navatelangana.com



రక్తదానం చేసి ముగ్గురి ప్రాణాలు కాపాడుదాం

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

వివరాలు 3 లో...



పారిశుద్ధ్య లోపంతో అక్కంపేట పరేషాన్

వివరాలు 3 లో...

దొంగల చేతికి రాష్ట్రం పోతే ఉంటదా.?

- కేసీఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే నయవంచన
- గులాబీ జెండాకు కంచుకోట "స్టేషన్ ఘన్‌పూర్"
- వంద టిక్కెట్లు..నూటొక్క దందాలు కాంగ్రెస్‌వీ
- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దొంగల చేతికి రాష్ట్రాన్ని అప్పగిస్తే ఉంటదా అని మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మెన్ పాగాల సంపత్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి 100 టికెట్లు నూటొక్క దందాలు అన్నట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ టికెట్ రానివారు గాంధీభవన్‌లో చెప్పుకోలేని పరిస్థితిలోఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ద్రోహుల చేతిలోకి, అవినీతిపరుల చేతుల్లోకి పోయిందన్నారు. ఓటుకు నోటు కేసులో రూ.50 లక్షలు లంచమిస్తూ పట్టపగలే దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అన్నారు. రేవర్‌రెడ్డి రూ.50 కోట్లనిచ్చి పీసీసీ పదవి కొనుక్కున్నాడని ఆపార్టీ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా చెప్పారని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పిన మాటలు నిజమైతే రాహుల్ గాంధీ బయటపెట్టాలన్నారు. ఇద్దరికీ టిక్కెట్లు ఇవ్వడంతో అది నిజమేనని అర్థమవుతుందన్నారు. రేవంత్‌రెడ్డి ఇవ్వాళ ఐదు కోట్లు, పదెకరాల భూమికి ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నారని కాంగ్రెస్ నేతలే అంటున్నారని ఇలాంటోళ్ళ చేతుల్లోకి రాష్ట్రంపోతే తెలంగాణ పరిస్థితిని ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నియోజకవర్గంతో తనకెంతో అవినావభావ సంబంధం ఉందన్నారు. గులాబీ జెండాకు స్టేషన్ ఘనపూర్ కంచుకోటగా అభివర్ణించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నాయకులు పక్క పార్టీలవైపు చూసే పరిస్థితి, రిజెక్టెడ్ క్యాండిడేట్లతో కాంగ్రెస్ గోడౌన్ నిండిపోయిన పరిస్థితన్నారు. అలాంటోళ్లు ఈ రాష్ట్రంలో గెలిచేది లేదని, అధికారంలోకి వచ్చేది లేదన్నారు. తమ నియోజక వర్గాల్లో గెలవలేక నల్లగొండలో ఓడిన కోమటిరెడ్డి, కొడంగల్‌లో ఓడిన రేవంత్ రెడ్డి

మిగతా 2లో...



బీజేపీ విధానాలతో...
దళితులపై పెరుగుతున్న దాడులు

- సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్న బీజేపీ
- డిసెంబర్ 4 ఛలో ఢిల్లీ జయప్రదం చేయండి
- డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధనకార్యదర్శి మారుపక అనిల్‌కుమార్

నవతెలంగాణ-మట్టెవాడ

75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో దళితులపై నేటికీ దాడులు జరుగుతూనే ఉన్నాయని బిజెపి ప్రభుత్వం వచ్చాక ఆ దాడులు మరింత ఎక్కువ రేట్లు పెరిగాయని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. శనివారం శివనగర్ తమ్మెర భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఏలెందర్ అధ్యక్షతన దళిత సమ్మిట్ సమావేశం సదస్సు జరిగింది. ఈ సమావేశం నకు డిహెచ్పిఎస్, బికెఎంయు, డిబిఎఫ్ ల సంయుక్తక ఆధ్వర్యంలో సదస్సు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర్య%శీ% తర్వాత ఇంకా దళితులపై దాడులు జరగడం శోచనీయం అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులపై 300రేట్లు దాడులు పెరిగాయన్నారు. దళితుల కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు వారి దరిచేరలేదాని అన్నారు. తిరోగమన భావజాలం కలిగిన బిజెపి నేతతములోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగం రద్దుకు కుట్రలు చేస్తుందన్నారు. రాజ్యాంగానికి గుండెకాయ లాంటి ప్రజాస్వామ్యం సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలగించారనీ ఆవేదన వ్యక్తంచేశారు. పౌరుల ప్రజాతంత్ర హక్కులపై ఉక్కు పాదం మోపుతుందన్నారు.జనాభా దామాషా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించి దళితుల అభివద్ధికి ఖర్చుపెట్టాలన్నారు. ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ చట్టాన్ని దేశమంతటా అమలు చేయాలన్నారు. ఉపాధిని కల్పిస్తున్న ప్రైవేట్ రంగంలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అమలు చేయడం లేదన్నారు. డి బి ఎఫ్ కార్యదర్శి సుంచు రాజేందర్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులు రద్దు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థను తీసివేయాలని కుట్ర పన్నుతున్నారనీ, అభివద్ధి పేరుతో అసైన్మెంట్ భూములను కిరాతకంగా లాక్కుంటున్నారనీ అసైన్మెంట్ చట్టానికి, తూట్లు పొడుస్తున్నారనీ ఎస్సీ, ఎస్టీ భూముల అభివద్ధితో పాటుగా 100 రోజుల పని కల్పన కోసం వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర పన్నుతున్నారనీ ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నీరు కారుస్తున్నారనీ అన్నారు. బికెఎంయు జిల్లా కార్యదర్శి అక్క పెల్లి రమేష్ దళిత గిరిజన మహిళల పైన దాడులు హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై అగ్రకుల పెత్తందారుల దాడులు దాడులు పెరుగుతున్నాయని అన్నారు.ప్రజలంతా ఐక్యమై ప్రజా ఉద్యమాలను నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సిలివేరి బిక్షపతి, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి జున్ను రవి, జాన్ పాల్, రాచర్లా రాజేందర్ ,దేవరాజు, హరిబాబు, పైడి, తదితరులు పాల్గొన్నారు.




ఎన్నికల అధికారులు
సమన్వయంతో పని చేయాలి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎన్నికల అధికారులు సమన్వయంతో పని చేయాలని వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. శనివారం హనుమకొండ ఐడీఓసీ సమావేశ మందిరంలో జరిగిన ఎన్నికల జిల్లా ఇంటలిజెన్స్ కమిటీలో హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్యలతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలలో శాసనసభ ఎన్ని కలు సజావుగా నిర్వహించడానికి నియమించిన బందాలన్నీ సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల్లో ప్రధానమైన టీమ్‌లో మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ నిర్వహణ కమిటీల పాత్ర ప్రధానమైనవని తెలిపారు. ఈ రెండు కమిటీలు సమన్వయంతో పని చేస్తే ఎలాంటి ఒత్తిడులు లేకుండా మిగతా ఎన్నికల ప్రక్రియ సజావుగా చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు, సీ-విజిల్ యాప్,

మిగతా 2లో...



ఇద్దరు విద్యార్థులను మింగేసిన ఆకేరు

నవతెలంగాణ-నర్సింహులపేట

దసరా సెలవుల్లో ఉత్సాహంగా తిరిగిన ఇద్దరు స్నేహితులు సరదాగా ఈతకు వెళ్లి ఆకేరు వాగులో మునిగి అనంత లోకాలకెగిసిన ఘటన జయపురం గ్రామ శివారు బక్కతండాలో చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం జయపురం గ్రామ శివారు బక్కతండాకు ఆనుకుని ప్రవహిస్తున్న ఆకేరు వాగులో ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులైన గుగులోతు సతీష్ (16) వాంకుడోత్ కార్తీక్ (16) లు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు.శుక్రవారం సాయంత్రం బయటికి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు ఎంతకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తక్షణమే పరిసర ప్రాంతాల్లో వెతకగా ఆకేరు వాగు ఒడ్డుకు విద్యార్థులు వెళ్లిన ద్విచక్ర వాహనం వారి చెప్పులు, వారి బట్టలు కనిపించడంతో

మిగతా 2లో...

c m y k

పోలీస్, సీఆర్పీఎఫ్ బలగాల కవాతు

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు సీఐ హథిరాం, ఎస్సై తోట మహేందర్ సూచించారు. రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా శనివారం మండల కేంద్రంలో సీఐ హాథిరాం, ఎస్సై తోట మహేందర్ ఆధ్వర్యంలో పోలీస్, కేంద్ర సిఆర్పిఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. పోలీసులతో నిఘా పటిష్టం చేశామని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురవద్దన్నారు.

దళితులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్రంలో అణగారిన వర్గాలకు చెందిన దళితుల అభివద్ధికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసి, దళితుల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని టీడీఎఫ్ నియోజకవర్గ ఇంచార్జ్ దెబ్బేట శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం టీడీఎఫ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, బత్తిని శ్రీనివాస్, మహాలక్ష్మి వెంకటరామ నరసయ్య, దేవినేని వేణుకృష్ణ, జాటో తు సదర్‌లాల్, చెడిపాక అశోక్, సర్పంచ్ గుగులోతు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

దొంగల చేతికి రాష్ట్రంపోతే ఉంటదా...

మొదటి పేజీ తరువాయి...

మునుగోడులో ఓడిపోయిన రాజగోపాల్ రెడ్డిలు కామారెడ్డి, సిద్దిపేట, సిరిసిల్లలో తనపై పోటీ చేస్తామని మాట్లాడుతున్నారన్నారు. మీ ఊర్లో గెలవనోళ్ళు, కేసీఆర్ పై పోటీ చేస్తాననడం, కాంగ్రెస్‌కు అభ్యర్థులు దిక్కులేక పోటీ చేయడమే తప్ప మరొకటి లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అద్భుతమని, కేసీఆర్ అంటేనే ఒక నమ్మకం, విశ్వాసం అని కాంగ్రెస్ అంటే ఒక నయవంచన.. మోసానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 2009లో అధికారంలోకి వస్తే 9గంటల కరెంటు, ఇంటికి ఆరు కిలోల బియ్యం, తండాలు గ్రామపంచాయతీలని ఒక్కటి కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. రానేరాదన్న తెలంగాణ రాష్ట్రాన్ని చావునోట్లో తలపెట్టి తెచ్చింది కేసీఆర్ అని అన్నారు. కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్టు, ప్రతీ ఇంటికి త్రాగునీరు, సాగునీటితో కోటి ఎకరాల మాగాణి చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. కడియం శ్రీహరి గెలవగానే మనకున్న అనేక హామీలు అమలు చేసుకుందామన్నారు. అసైన్డ్ భూములు పట్టాలు అందించే వీలుగా మేనిఫెస్టోలో పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలోనే అధిక మెజారిటీతో కడియంను గెలిపించి, అన్నింటా పథకాల్లో అదనపు కోటాతో కేసీఆర్ పాలన ముందుకు సాగుతుందన్నారు. కడియం అపార అనుభవంతో నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి జరగాలంటే గెలిపించాలని ఆకాంక్షించారు. ముందుగా నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మంత్రులు దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, స్వామిగౌడ్, ఎంపి దయాకర్, మేయర్ గుండు సుధారాణి, జెడ్పీ చైర్మన్, జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఎడవెళ్లి క్రిష్టా రెడ్డి, రైస్ మిల్లర్ల రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మధు సూధన్ రెడ్డి, మారుజోడు రాంబాబు, పొట్లపల్లి శ్రీధర్ రావు, బూర్ల శంకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, నాగుర్ల వెంకన్న, జగన్మోహన్ రెడ్డి, పార్టీ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థులను మింగేసిన ఆకేరు...

మొదటి పేజీ తరువాయి...



నీటిలో మునిగి ఉంటారని భావించి స్థానిక నర్సింహుల పేట పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని పరిశీలించారు. ఎస్సై గండ్రాతి సతీష్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు వాగులో వెతకగా శనివారం ఉదయం రెండు గంటలకు ఇద్దరి విద్యార్థుల మతదేహాలు లభ్యమయ్యాయి. వారిలో ఒకరు తొర్రూరులోని ఓ ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జయపురం గ్రామ శివారు బక్కతండాకు చెందిన గుగులోతు కోట్యా, కవిత దంపతుల కుమారుడు కాగా మరొకరు ఇల్లంద (పాల్వంచ) మండలం పోలారం తండాకు చెందిన వాంకుడోతు శంకర్ సరోజల కుమారుడు వాంకుడోత్ కార్తీక్‌గా గుర్తించారు. సతీష్, కార్తీక్ లు సమీప బంధువులుకాగా చిన్నప్పటినుండి కలిసిమెలిసి తిరిగే వారని, సెలవులు వచ్చాయంటే ఇద్దరు కలిసి తిరిగేవారన్నారు. దసరా వేడుకల్లో ఎంతో ఉత్సాహంగా గడిపి కళ్ళ ముందే గంతులేసిన విద్యార్థులు విగతజీవులుగా కనిపించడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేల రోదిస్తున్నారు. విద్యార్థుల మతదేహాలను చూచి తండావాసులు శోక సంద్రంలో మునిగి పోయారు. కాగా ఈ ఘటనపై కేసునమోదు చేసుకున్న నర్సింహులపేట పోలీసులు, పోస్ట్ మార్టం నిమిత్తం ఇరువురి మతదేహాలను మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి మృతుల కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు.

ఎన్నికల అధికారులు సమన్వయంతో పని చేయాలి

మొదటి పేజీ తరువాయి...

సువిధ, ఏఎంసీ, వ్యయ నిర్వ నిర్వహణ కమిటీ, ఎంసీ ఎంసీ కమిటీల పనితీరును తెలు సుకుంటూ దిశా నిర్దేశం చేశారు. సమస్యాత్మక, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల గుర్తింపు వెంటనే పూర్తి చేయాలన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా ఇప్పటివరకు నగదుకు సంబంధించి 29 మంది రూ.55,44,444లు స్వాధీనం చేసుకొని, సరైన ఆధారాలు సమర్పించగా వారికి నగదు తిరిగి అప్పగించడం జరిగిందన్నారు. . వచ్చే వారంలో రాష్ట్రస్థాయి ఎన్నికల అధికారులు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు సమగ్ర నివేదికతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో రిటర్నింగ్ అధికారులు షేక్ రిజ్వాన్ భాషా, అశ్విని తానాజీ వాకడే, కష్ణ వేణి, అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీసీపీలు అబ్దుల్ బారి, రవీందర్ ఏసీపీలు, జిల్లా వరంగల్ హనుమకొండ జిల్లాల ఎన్నికల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA
E.P.NO. 193 OF 2018

Between :
Bandi Ramesh ...Decree-Holder
And
Kaveti Kedari ...Judgment-Holder

NOTICE

To,
Kaveti Kedari, S/0 Komuraiah, Age 58 Years, Occu: Business, R/o. H.No 18-4-24, Kareemabad, Warangal.

Please take notice that the Decree holder have filed above E.P against the Judgment debtor for public auction in respect of E.P schedule property and the same is posted on 14-11-2023, for Your appearance, your are hereby required to appear on 14-11-2023, either in person or through an advocate before the honourable court ADDL Senior Civil Judge at Hanumakonda, at 10-30, A.M. if you are fail to appear on 14-11-2023, The matter will be decided as per the documents presented before the honourable court.

//BY ORDER OF THE COURT//
M.SAMPATH
ADVOCATE - Hanamakonda

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
OS.NO 4859 OF 2022

Between:
Thumma Vijayanand Reddy ... Plaintiff
And
Topucherla Madhusudan Rao ...Defendant

NOTICE

TO,
Topucherla Madhusudan Rao, S/o. Madhava rao, aged about 61 years, Occu:Agriculture, R/o. Inavolu Village and Mandal in Hanumakonda District.

The plaintiff filed the above suit for declaration and injunction against the defendant. The above suit is posted to 10-11-2023 for the appearance of defendant. So the defendant shall appear before the Honourable court on 10-11-2023 at 10.30 A.M. directly or through an advocate, otherwise the suit will be decided on the merits. Given under the order by the Hon'ble court.

Sd/-
Principal junior civil judge at Hanumakonda

AKULA SUBASH BABU
Advocate,
H .NO.7-1-291, Near New Bus Stand - Hanamkonda

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: WARANGAL
A.R.B.NO: 214/2023

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Hanamkonda Branch, ..Disputant
AND
Kusuma Rahul & Others .Opponents

OP.No: 01. Kusuma Rahul, S/o: Narsimha swamy, Age: 27 Years, Occ; Private Employee, R/o: H.No. 18-4-158, Kamunepenta, Kareemabad, Warangal.
OP.No: 02. Majoju Ramesh Kumar, S/o: Venkat Narayana, Age: 54 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 2103877, O/o. MPUPS Komatipally thanda, Hasanparthy, Warangal, R/o: H.No. 2-12-332.. Opp: KU II nd Gate, Vidyaranyapuri, Warangal.
OP.No: 06. Kusuma Niveditha, W/o: Narsimha swamy, Age: 49 Years, R/o: H.No. 18-4-158, Kamunepenta, Kareemabad, Warangal.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **10-11-2023.** for your appearance. On that day you have you appear in person at **11.00 A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Warangal.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT WARANGAL
O.S.NO. 558 OF 2023

Between:
1) Bitla Prasada Ramulu
2) Bitla Krishna Mohan ...Plaintiffs
And
1) Neeraja Mateti
2) Bitla Murali Mohan
3) Bitla Vamshi Mohan
4) The Tahsildar, Warangal
5) The State of Telangana, Rep. by the District Collector, Warangal
6) To whom so ever it may concern ...Defendants

NOTICE

(D6) To whom so ever concern:

Please take notice that the above named plaintiffs filed the above suit to issue Legal Heirs Certificate regarding the estate of Late Bitla Kamala was died on 13-06-2022. The above case is posted on 06-11-2023 for objections if any. If anybody is having objections regarding the aforesaid Legal Heirs certificate they may appear before the Honourable Court at 10:30 A.M. on 06-11-2023 either personally or through Advocate, failing which the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE COURT //
Sd/-
CHAKILAM UPENDER,
ADVOCATE,
H.No : 8-7-106,
Opp : Govindrajula Gutta, Warangal

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: WARANGAL
A.R.B.NO: 16/2023

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Hanamkonda Branch, ...Disputant
AND
Koyyada Srinivas & Others ...Opponents

OP.No: 04. Munigala Sudhakar, S/o: Benny, Age: 54 Years, Occu: General Helper Gr.1, Employee ID; 006014, O/o. Joint Manager (Admn), Telangana state tourism development corporation Ltd., Himayathnagar, Hyderabad, R/o: 10-5-825/7, Indralaxminagar, Tukaram gate, Secunderabad.
OP.No: 05. Vakkelli Ravi Kumar, S/o: Shankar, Age: 26 Years, Occu: Junior Lineman, Employee ID; 40009900, O/o. Asst. Engineer Elecl. Operation/TSNPDCL, Narayanagiri, R/o: H.No. 5-44/H, Hummainagar, Mallampalli, Dist. Mulugu.ool, Orus, Warangal, R/o: H.No. 16-1-205, SRR thota, Near durga function hall, Warangal.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted **on: 10-11-2023** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Warangal.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: WARANGAL
A.R.B.NO: 14/2023

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Jangaon Branch, ...Disputant
AND
Mandapelli Suresh & Others ..Opponents

OP.No: 01. Mandapelli Suresh, S/o: Suraiah, Age: 34 Years, Occu: Branch Post Master, Employee ID; 50007486, O/o. Post Master, Jangaon, R/o. H.No.2-98, Vill; Penchikalapeta, Mdl; Atmakur, Dist. Warangal.
OP.No: 02. Jannu Komuraiah, S/o: Ramulu, Age: 49 Years, Occu: Police Constable-1152, Employee code; 2105168, O/o. Traffic Police Station, Hanamkonda, R/o. H.No.5-1, Maheshwaram, Mdl; Narsampet, Dist. Warangal.
OP.No: 03. Pasula Vamshidhar, S/o: Narsaiah, Age: 35 Years, Occu: Head Warder, Employee code: 1008155, O/o. District Jail, Adilabad, R/o. H.No.2-102, Vill; Penchikalapeta, Mdl; Atmakur, Dist. Warangal.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **10-11-2023** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Warangal.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: WARANGAL
A.R.B.NO: 17/2023

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Hanamkonda Branch, ...Disputant
AND
Lyada Linga Murthy & Others ..Opponents

OP.No: 02. Gunde Ravi Kiran, S/o: Komuraiah, Age: 49 Years, Occu: Hindi Pandit Gr-II, Employee code; 2144351, O/o. ZPSS Nandanam, Inole, Warangal, R/o: H.No. 19-10-48, Shambunipet, Warangal. OP.No: **03. Jatoth Ramulu,** S/o. Lachiram, Age: 46 Years, Occ: Secondary Grade Teacher, Employee Code: 2124219, O/o.Head Master, ZPSS Wardhannapet, Mdl; Wardhannapet, Dist. Warangal, R/o. H.No.2-44/1, Errakunta thanda, Boddugonda, Gudur, Warangal.
OP.No: 05. Pasunoori Ramaraj, S/o: Sailu, Age: 51 Years, Occu: Language Pandit Gr-II, Employee code; 2144134, O/o. ZPHS Authapuram, Mdl; Peddavangara, Dist. Mahabubabad, R/o: H.No. 41-3-24, Bollikunta, Warangal.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **10-11-2023** for your appearance. On that day you have you appear in person **at 11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Warangal.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: WARANGAL
A.R.B.NO: 15/2023

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Jangaon Branch, ...Disputant
AND
Surineni Sravanthi & Others ..Opponents

OP.No: 01. Surineni Sravanthi, W/o: Suman Rao, Age: 34 Years, Occu: Business, R/o: H.No. 2-43, Punnel, Wardhannapet, Warangal.
OP.No: 02. Boppani Akash Rao, S/o. Srirama Rao, Age; 28 Years, Occu; Assistant Engineer, Employee ID: 01078681, O/o. Assistant Engineer, TS GENCO, Sub division-II, Kakatiya thermal power project, Chelpur, R/o: H.No. 1-21, Lohitha Sangem, Warangal.
OP.No: 03. Lingampally Anil, S/o: Ravinder Rao, Age: 30 Years, Occu: Police Constable (AR), Employee code: 0851125, O/o. Police Station, Mulugu, R/o. H.No. 1-88/2, Shayampet, Jammikunta, Dist. Karimnagar.
OP.No: 05 Sudhati Vinil, S/o: Bhaskar Rao, Age: 29 Years, Occu: Business, R/o: H.No. 2-6, Punnel, Wardhannapet, Warangal.
OP.No: 06. Nimmani Suman Rao, S/o: Kishan Rao, Age: 38 Years, Occu: Business, R/o: H.No. 2- 43, Punnel, Wardhannapet, Warangal.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **10-11-23.** for your appearance. On that day you have you appear in person **at 11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Warangal.

ఆధారాలు లేని రూ.2.03,800 నగదు సీజ్

నవతెలంగాణ-ఖానాపురం



పోలీసుల తనిఖీలలో సరియైన ఆధారాలు లేని రూ. 2,03,800లను సీజ్ చేసిన సంఘటన మండల పరిధిలోని మంగళారిపేట చెక్ వద్ద నెలకొన్నది. స్థానిక ఎస్సై మాధవ్ గౌడ్ అందించిన వివరాల ప్రకారం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని మంగళ పేట సమీపంలో వరంగల్, మహబూబాబాద్ జిల్లాల సరి హద్దున చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. పోలీసుల రోజువారి వాహన తనిఖీల్లో భాగంగా ఎల్కాడు మండల నివాసి కోల్తి రమేష్ వద్ద సరియైన ఆధారాలు లేని రూ.2,03, 800 లను గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సరైన ఆధారాలు లేని రెండు లక్షల మూడు వేల ఎనిమిది వందల రూపాయలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | అక్టోబర్ 29 2023 | www.navatelangana.com

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● ఆశీర్వదించి తిరిగి అసెంబ్లీకి పంపండి : పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

దివ్యాంగుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీఠ వేసి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎంఎఆర్ గార్డెన్‌లో నిర్వహించిన దివ్యాంగుల ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు సామాజిక స్థితిగతులను అవమానపర్చిన పార్టీలు తిరిగి ఓట్లుఅడగానికి వస్తున్నారని వారి పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏనాడు పట్టించుకోని నాయకులు ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చి మొసలి కన్నీరుకార్చుతున్నారన్నారు. తెలంగాణ రాక ముందు రూ.200ల పింఛన్ ను కేసీఆర్ ప్రభుత్వం నేడు రూ.4వేలకు పెంచి దివ్యాంగుల గౌరవాన్ని అందలమెక్కించిందన్నారు. ఉద్యమ నేత కేసీఆర్ ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లానన్నారు. సాగు నీటి వనరులను పెంచడంతో వ్యవసాయాభివృద్ధిలో నర్సంపేట అగ్రగామిగా నిలించదన్నారు. పైలెట్ ప్రాజెక్టులతో దళితులు, రైతులకు సంక్షేమ పథకాలు తీసుకొచ్చి చేయూతనిచ్చామన్నారు. మెడికల్‌కాలేజ్, జిల్లా ఆసుపత్రి తీసుకొచ్చి పేదలకు అందుబాట్లో వైద్యం అందించడానికి రంగం సిద్ధం చేశామని తెలిపారు. కరోనావంటి క్లిష్ట పరిస్థితిలో ప్రజలకు ప్రాణాలకు తెగించి అందుబాట్లో ఉండి సేవలందించామని గుర్తు చేశారు. నర్సంపేటలోనే ఉంటూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిస్తేనే నియోజకవర్గ రూపురేఖలు మార్చానని మరో సారి అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపిస్తే వివిధ దశలలో మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి రుచి ఏంటో చూపిస్తానన్నారు. దివ్యాంగులు కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని తిరిగి స్వాగించుకోవాలని కోరారు.

దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దివ్యాం గుల సంక్షేమానికి రూ.10వేలకోట్లకుపైగా నిధుల కేటాయించి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. దివ్యాంగుల సామాజిక స్థితిగతులకు సహకరించిన బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటేసి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్లమనోహర్‌రెడ్డి, అడ్డరాజు, నూకల కృష్ణమూర్తి, ఈదునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికల పరంపర...

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికల పరంపర సాగుతుంది. దుగ్గొండి మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుస్సారి బాబురావు, నెక్కొండ మండలానికి చెందిన పలు పార్టీలకు చెందిన వారు చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నెక్కొండ మార్కెట్ యార్డులో శనివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్ ప్రారంభించారు. రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో మోడెం సురేష్, మార్కెట్ ఏఎంఎస్ భాస్కర్, జ్యోతి ప్రకాష్, ఏఈఓ వసంత, రైతులు తేరాల ఉపేందర్, మల్లమ్మ, బొల్లె శ్రీనివాస్, పొట్లపల్లి సురేష్, స్వప్న, మార్కెట్ సిబ్బంది రహీం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ అంబాసిడర్లు ఎన్నికల్లో సైనికుల్లా పని చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

క్యాంపస్ అంబాసిడర్లు ఎన్నికల్లో సైనికుల్లా పని చేయాలి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో క్యాంపస్ అంబాసిడర్‌గా గుర్తించిన విద్యార్థులతో జరిగిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని సమర్థవంతంగా చైతన్యం కల్పించుటకు పలు సూచనలు చేశారు. కాలేజీలో బ్రాం దాలుగా ఏర్పడి అర్హులైన ప్రతిఒక్కరినీ ఓటర్ అవగాహనతోపాటు 18 ఏళ్ల నిండిన యువతి యువకులు ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేయనట్లైతే నామినేషన్ తేది లోపు యాప్‌లో ఫామ్ 6 ద్వారా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. వారం రోజుల్లో మీ మీ కాలేజీ పరిసర ప్రాంతాల్లో విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు ఎక్కువగా సంచరించు ప్రాంతాలైన బస్ స్టేషన్, రైల్వే స్టేషన్, మార్కెట్ పరిసరాల్లో ఫ్లాష్ మాబ్ ల ద్వారా ఓటర్లలో అవగాహన కల్పించి ఓటరు శాతాన్ని పెంచే విధంగా ప్రజల్లో చైతన్యం కల్పించాలని అన్నారు.గత ఎన్నికల్లో నర్సంపేట,వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ఓట్లు పోల్ శాతం 91శాతం కాగా, వరంగల్ తూర్పు నియోజక వర్గం పరిధిలో 72శాతం ఓట్లు పోలింగ్ జరిగిందని అన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గుటకు అర్బన్ యూత్ కారణమని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఇలాటి పరిస్థితులు పునరావతం కాకుండా ప్రజలు, యువకుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఓటింగ్ రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించడంవలన కొంతమంది స్వప్రయోజనాల కోసం ఓటును నిర్లక్ష్యంచేయటకు ఆస్కారమున్నందున, ఓటు ప్రాముఖ్యతను తెలిసేలా జిల్లాలోని ప్రతి డిగ్రీ కాలేజీ విద్యార్థులు ప్రజలకు, యువతకు అవగాహన కల్పించాలని అన్నారు.భారత రాజ్యాంగంలో పొందు పరచిన ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి ఎథికల్ ఓటింగ్ జరిగేలా మీవంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఎలక్షన్ కమిషన్ గైడ్‌లైన్స్ మేరకు మోడల్ పోలింగ్ స్టేషన్, యూత్ మేనేజ్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసామని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పీడబ్ల్యుడీ, సిటిజన్స్ సునాయసంగా ఓటుహక్కు వినియోగించుటకు సౌకర్యాలు కల్పించామని, వారికి పోలింగ్ రోజున సహాయార్థం కళాశాలల్లోని 18 ఏళ్ల లోపు ఉత్సాహవంతులైన విద్యార్థుల పేర్లు నమోదు చేసినట్లయితే కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి వారి సహాయం తీసుకోవడం జరుగుతుందన్నారు.

మొబైల్ ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి సీ-విజిల్ యాప్ ఉపయోగించుకొని, ఓటరును ప్రలోభాలకు గురి చేసే ఎలాంటి చర్యలైనా, సీ- విజిల్ యాప్ ద్వారా మీ పేర్లు బహిర్గతం అవకుండా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహమూర్తి, పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ బాల కృష్ణ , జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన ఉన్నతాధికారులు

నవతెలంగాణ-మట్టెవాడ



నేషనల్ క్వాలిటీ స్టాండర్డ్ గుర్తింపు సాధించుట కొరకు రాష్ట్రహెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ నోడల్ ఆఫీసర్, కమిషనర్ జేవి శ్రీనివాస రావు హైదరాబాద్ నుండి విచ్చేసి గత రెండు రోజులుగా హనుమకొండ జిల్లాలోని 10 హెల్త్‌అండ్‌వెల్నెస్ సెంటర్ లను సందర్శిస్తున్నారు. జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పల్లె దవఖానాలలో ముఖ్యమైన 7 సర్వీస్ లలో గర్భిణీ స్త్రీల పరీక్షణ, సుఖప్రసవం, పుట్టిన శిశువుల ఆరోగ్య పరిరక్షణ సేవలు, బాల్యంలో కౌమార దశలో అందించే ఆరోగ్య సేవలు, కుటుంబ నియంత్రణ, అంటువ్యాధులు ప్రభలకుండా తీసుకునే చర్యలు, సాధారణ వ్యాధుల నిర్వహణ అసంక్రమిత వ్యాధుల నిర్వహణ సేవలు పటిష్ట పరిచేందుకు తీసుకోవలసిన చర్యలు ప్రజలకు అందిస్తున్న సేవలు, వసతులు, జాతీయ కార్యక్రమాల అమలు, రికార్డుల నిర్వహణ, రోగులతో ఇంటర్వ్యూ చేసి వివిధ అంశాలను, సేవలను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ యాకూబ్‌పాషా, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, ఎల్కతుర్తి, ఉప్పల్, కమలాపూర్, ఆత్మకూర్, రాయపర్తి కొండపర్తి పీహెచ్ సీల వైద్య అధికారులు,పల్లె దవఖానా వైద్య అధికారులు, సిహెచ్ఓ, డిపిఓ ఎన్‌హెచ్ఎం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ సర్కిల్‌లో జీడబ్ల్యుఎంసీ అదనపు కమిషనర్ ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-వరంగల్

కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయాన్ని అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భం గా రెవెన్యూ అధికారి ఛాంబర్, జనన, మరణ ధృవీ కరణ విభాగం, పరువేక్షకుల, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో పర్యటించి రికార్డు లను పరిశీలించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న అదనపు కమీషనర్ ఆర్ఐల పనితీరు, ఫైళ్ళ క్లియరెన్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేస్తూ సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేయాలని, కాశీ బుగ్గ సర్కిల్ పరిధి లో పన్ను వసూళ్లలో అనుకున్నంత పురోగతి లేదని రోజువారీ వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలని లేకుంటేచర్యలు తప్పవని ఆర్ఐలను హెచ్చరించారు.

దీర్ఘ కాలం దస్త్రాలను పెండింగ్ లేకుండా అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి షహజాదిబేగం, పర్యవేక్షకులు హబీబ్, ఆర్ఐలు విజయ్,సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ నేవీ అగ్నివీర్ ఉద్యోగానికి నెక్కొండ యువకుడు

నవతెలంగాణ-నెక్కొండ



ఇండియన్ నేవీ అగ్నివీర్ ఉద్యోగానికి నెక్కొండకు చెందిన విద్యార్థి అంబాల సాయి ఎంపికయ్యారు. నల్గొండ పట్టణంలోనిరామయ్య డిఫెన్స్ అకాడమిలో చదువుతున్న సాయి జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడన్నారు. సాయిరామయ్య డిఫెన్స్ అకాడమిలో డిగ్రీతోపాటు డిఫెన్స్‌కోర్స్ మొదటి సంవత్సరం చదువు తూ గత జూలైలో ఇండియన్ నేవీ అగ్నివీర్ నిర్వహించిన ఎస్ఎస్ఆర్ జాతీయ పరీక్షకు హజరయ్యాడు. ఇటీవల ఫలితాలు విడుదలకాగా నవంబర్ 15న ఐఎన్ఎస్ చిలుకకు హాజరు కావాల్సి ఉందని రామయ్య డిఫెన్స్ అకాడమి డైరెక్టర్ రామయ్య శ్రీనివాస్ తెలిపారు. ఇండియన్ నేవిఅగ్ని వీరులో ఉద్యోగం సాధించిన సాయిని సర్పంచ్ సొంటిరెడ్డియమున, కొమ్మర్ల నాగయ్య అంబాలరాంగోపాల్, సిబ్బందిని అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | అక్టోబర్ 29 2023 | www.navatelangana.com

పోలీసు కమిషనరేట్‌లో కిట్స్ విద్యార్థుల రక్తదానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం వరంగల్ నగర పోలీసు కమిషనరేట్‌లో నిర్వహించిన రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. పోలీసు అమరవీరులకు నివాళుల స్ఫూర్తిగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో హన్మకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి, ఎస్సై యుగంధర్‌లు రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ఫిజిక్స్ అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్.సతీష్‌చంద్ర, సాయి రాంరెడ్డి, ఎన్ఎస్ఎస్ క్లబ్ విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుధ్య లోపంతో అక్కంపేట పరేషాన్

- డెంగ్యూతో మంచంపడుతున్న వైనం
- డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం
- దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు





నవతెలంగాణ-ఆత్మకూర్

అధికారుల నిర్లక్ష్యం పాలకుల పట్టింపులేని తనంతో చెత్తాచెదారంతో పేరుకుపోయిన డ్రైనేజీలు దోమలకు నిలయంగా మారడంతో దోమ కాటుతో ప్రజలు మంచం పడుతున్నారు. ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో విష జ్వరాలు, డెంగ్యూ జ్వరాలతో మంచం పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించకపోవడంతో దోమలకు నిలయంగా మారాయి. దోమకాటుకు గురైన ప్రజలు డెంగ్యూ జ్వరంతో ఇప్పటికే పదిమంది మంచం పట్టారని గ్రామస్తులు తెలిపారు.10 రోజుల క్రితం దోమకాటుకు గురై వైరల్ ఫీవర్‌తో సర్పంచ్ దంపతులు సైతం మంచం పట్టారని గ్రామస్తులు అంటున్నారు. అయినా అధికారులలో చలనం లేదు. డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు విపరీతమైన దోమలు తయారవుతున్నాయని గ్రామస్తులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు మండల అధికారులకు గ్రామస్తులు సమాచారమిచ్చిన కూడా పట్టించుకోకపోవడం లేదని అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సరిగా డ్రైనేజీలు లేక వాడకపు నీరు వర్షపు నీరు రోడ్లపై నిలుస్తుండడంతో దోమలకు ఆవాసాలుగా ఏర్పడుతున్నాయాని జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా చొరవచూపి నిర్లక్ష్యపు అధికా రులపై చర్యలు తీసుకుని డ్రైనేజీలను శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దాస్యం ప్రచారానికి ఒకరోజు వేతనం విరాళం



నవతెలంగాణ-కాజీపేట

అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న దాస్యం వినయ్ భాస్కర్ శనివారం కాజీపేట చౌరస్తాలో ప్రచార నిర్వహించగా కాజీపేటలోని సమ్మయ్య పాన్‌షాప్‌లో పనిచేసే బలరామనే గుమస్తా అతని రోజువారి వేతనం వెయ్యి రూపాయలు దాస్యం వినయ్‌భాస్కర్ ప్రచార ఖర్చుల కొరకు అందించారు. పాన్ షాప్ నందు పనిచేస్తున్నటువంటి వ్యక్తి తమ గెలుపు కొరకు రోజువారి కూలి తమకు అందించినందుకు దాస్యం వినయ్‌భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై గీసుగొండ పంచముఖి దేవాలయం సమీపంలో నర్సంపేట నుండి వరంగల్ వైపు వెలుతున్న ఆర్టీసి బస్ ఢీకొని గుర్తు తెలియని 65 ముస్లిం మహిళ అక్కడికి అక్కడే మృతి చెందినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. చనిపోయిన మహిళ వివరాలు ఎవరికైనా తెలిస్తే ఎస్‌హెచ్‌ఓ రామకృష్ణ 8712685240, ఎస్సై వెంకన్న

రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడుదాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



నవతెలంగాణ-హసన్‌పర్తి

రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడుదామని వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆర్మూడ్ రిజర్వ్, ట్రాఫిక్ పోలీసుల సంయుక్త అధ్వర్యంలో ఎంజీఎం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి ఆర్మూడ్ రిజర్వ్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితోపాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వ చ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు.

అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని అన్నారు. ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకురావాలని కోరారు. పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ దాసరి మురళీధర్, అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, రాగ్యానాయక్, ఎఆ రామకృష్ణస్వామి, ఏసీపీలు నాగయ్య, అనంతయ్య, సురేందర్, జితేందర్‌రెడ్డి, భోజరాజు, కృష్ణ, విజయకుమార్, ఆర్ఐలు శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్, పర్జున్‌రాజు, ఇన్‌స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, వెంకన్న, శ్రీలక్ష్మీనారాయణతో పాటు పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్, ఎంజీఎం రక్తనిధి డాక్టర్ ఆశ, మోటివేటర్ కళ్యాణీ, పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్, పరిపాలన, ఎంజీఎం సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ నిర్వాహణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఏనుమాముల మార్కెట్ గోదాముల్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను శనివారం జిల్లాఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఏనుమాముల స్ట్రాంగ్ రూమ్ నుండి ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిమిత్తం నియోజక వర్గానికి 20 చొప్పున మూడు నియోజకవర్గాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి డివిజన్ కేంద్రాల నుంచి పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్స్‌లు, భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూంకు సీసీ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్లుకు ప్రవేశం, బారికెడింగ్, పార్కింగ్, మీడియా రూం ఇతర ఏర్పాట్లుపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత విధులు నిర్వహిస్తున్న కేంద్రబలగాలతో కలెక్టర్ సంభాషించి గట్టి నిఘా ఉంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో వాసుచంద్రా, ఎలక్షన్ సూపరిండెంట్ విశ్వ నారాయణా, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

యుద్ధానికి ఆయుధంతో సిద్ధంగా ఉన్నా...: జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణలోజరగనున్నఅసెంబ్లీ ఎన్నికలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేయ డానికి యుద్ధానికి ఆయుధంతో సిద్ధంగా ఉన్నానని ప్ర జలు తమను గెలిపియడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. శనివారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల కొరకు ప్రజా సమస్యల కొరకు పోరాడుతూ పార్టీ అభివద్ధి కొరకు కషి చేసిన తమకు టికెట్ ఇవ్వకపోవడం సరికాదన్నారు. పశ్చిమ నియోజకవర్గం నుండి ఎన్నికలలో పోటీ చేయడానికి యుద్ధానికి ఆయుధంతో సిద్ధంగా ఉన్నానని,ప్రజలు తమను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ మీటింగ్‌ల కొరకు కోట్ల రూపాయలు ఖర్చు చేశానని తీరా ఎన్నికలలో తమకు సీటు కేటాయించకపోవడం సరికాదన్నారు. ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థి అసమర్ధుడని,కాంగ్రెస్ ను మోసం చేయలేదని,ప్రజల్ని మోసం చేయలేదని భద్రకాళి అమ్మవారి మీద నేను ప్రమాణము చేస్తా,అభ్యర్థి సిద్ధంగా ఉన్నారన్నారు. .నా కాంగ్రెస్ కు ఓటెయ్యడానికి ప్రజలు సిద్ధంగా వున్న నాయకులు సిద్ధంగా లేరనీ,నాపై కుట్ర చేసరాన్నారు.

వరంగల్ పశ్చిమలో వినయ్ భాస్కర్ కు నాకే పోటీ అన్నారు.రెండు రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించండి : షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి షేక్‌రిజ్వాన్‌బాషా ఎన్నికల అధికా రులకు సూచించారు. శనివారం వరంగల్ తూర్పు ని యోజకవర్గ పరిధి గవిచర్ల క్రాస్ రోడ్ వద్ద ఆకస్మికంగా పర్యటించి విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బంద పనితీరును పరిశీలించి నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కోడ్‌ను ఖచ్చితంగా పాటించాలని, నగదు, ఇతరములు సీజ్ చేసేటప్పుడు తప్పకుండా పంచనామా చేస్తూ మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయాలని, అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ హెడ్ బిఎల్.శ్రీనివాసరావు, యాదగిరి ఫణిలు పాల్గొన్నారు.

రైలుకింద పడి ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అప్పలరావుపేట చెందిన యువకుడు వడ్డే హర్షవర్ధన్ (19) మనస్థాపంతో రైలు కింద పడి శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు. హర్షవర్ధన్ ఇంటికన్నె- నెక్కొండ రైల్వే స్టేషన్ల మధ్య మడిపల్లి రైల్వే గేట్ సమీపాన గుర్తు తెలియని రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించమన్నారు. శవ పంచానామా, శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వివరించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని ఉమ్మడి కోమటిపల్లి గ్రామ పాత తండా జీపి గ్రామం లోని నాయకులు బీఆర్ఎస్ పార్టీతో నిరుద్యోగులకు నష్టం కలుగుతుందని కెసిఆర్ ప్రభుత్వం ఉండడంవల్ల నిరుద్యోగులు బలి కాక తప్పదని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్,బిజెపి పార్టీల నుండి సుమారు 15 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి కొట్ట మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న ,వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం పాష ,ఉపాధ్యక్షులు కొంతం రాములు, కోశాధికారి కుంచాల రమేష్ ,మండల యువజన సంఘం అధ్యక్షుడు హనుమాన్ల జగన్, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు గండు అజయ్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి చరణ్ రెడ్డి ,అసెంబ్లీ యూత్ కార్యదర్శి కొట్టం రమణారెడ్డి, పాత్తాండ యూత్ అధ్యక్షుడు ఇస్లావత్ నరేష్, మండల ఉపాధ్యక్షులు పరిపాటి రవీందర్ రెడ్డి ,మండల ప్రచార కార్యదర్శిలు చిట్టబోయిన యాకన్న, ప్రభాకర్ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి సుధాకర్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాంకాల రాము, యువజన నాయకులు గుజ్జునూరు వినోద్ ,నద్దునూరి ప్రశాంత్ ,భూక్య జీవన్ , రాజ్ కుమార్ కిరణ్ తదితరులు ఉన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఖండించాలి: సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

పశ్చిమ దేశాల అండతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని, దమనకాండను ప్రతి ఒక్కరు ఖండించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. జిల్లా కేంద్రంలో పెరుమాండ్ల జగన్నాధం భవనంలో సిఐటియు ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ సభ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ పాలస్తీనీయన్లు వారి సొంత గడ్డపైనే పరాయివారైపోయారన్నారు. పాలస్తీనాను ఇజ్రాయెల్ ఆక్రమించుకుంటుందని తెలిపారు. హమస్ దాడిని సాకుగా చేసుకొని గాజాలోని సామాన్య పాలస్తినీయన్లను చంపేస్తుందని అన్నారు. అమెరికా అండతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఈనెల ఏడు నుంచి చేస్తున్న దాడులను తక్షణమే నిలిపేయాలంటూ ఐక్యరాజ్య సమితి అనేక తీర్మానాలు చేసినప్పటికీ, అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగిస్తూ, కుట్రలకు తెగబడిందని విమర్శించారు. వేలాదిమంది పాలస్తీనియన్లను హత్య చేసిందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఈ యుద్ధాన్ని ఖండిస్తున్నాయని తెలిపారు. ఈ యుద్ధాన్ని వెంటనే విరమించి పాలస్తీనా ఉనికిని గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మేట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, వెలిశాల సుధాకర్, వాసం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పిరికిపంద చర్యలకు పాల్పడుతుంది



నవతెలంగాణ-కురవి

రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం మరోసారి అధికారంలో రావడం కోసం గారడీలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ నేతల మాటలను వక్రీకరించి పిరికిపంద చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ కురవి మండల టౌన్ ప్రెసిడెంట్ నారాయణ రాజేందర్ కుమార్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు రాష్ట్రంలోని రైతులకు ప్రతి నెల రెండవ తారీఖు లోపు రైతు బంధు అందించాలని ఎన్నికల కమిషన్ కు వినతులు చేస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ మాటలను వక్రీకరించి రైతుబంధు ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇవ్వొద్దన్నారని అంటూ గ్లోబల్ ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడి పోతుందని సర్వేలు చెప్తున్న క్రమంలో కేసిఆర్ ఓటమి భయంతో తప్పుడు ఆలోచనలతో ప్రజలను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు అవీర మోహన్ రావు, మిరియాల లక్ష్మయ్య, కత్తి వెంకన్న, బూర్గుల కష్ణ, తరాల వీరభద్రం, ఆనందం, వీరన్న, విశ్వనాథం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఓటు పోకుండా కారు గుర్తుకే ఓటు వేయాలి: ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఒక్క ఓటు పోకుండా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఉగ్గంపల్లి, దేవోజీ తండా, మచ్చ తండా తండా, పూసల తండాలో ప్రజా ఆశీర్వాద ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాటా డారు. ఎన్నికల ముందు అందరూ మీ ఇళ్ళ ముందుకు వస్తారని వాళ్ల మాటలు నమ్మొద్దని అన్నారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు కలిగిన అర్హులందరికీ సన్నబియ్యం ఇస్తామన్నారు. ఎన్నికల తరువాత రేషన్ కార్డు కలిగిన ప్రతి



ఒక్కరికి రూ.ఐదు లక్షల కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి భరోసా అనే పథకం, మార్కెట్లో గ్యాస్ సిలిండర్ ఎంత ధర ఉన్న గ్యాస్ సిలిండర్ రూ.400 ఇవ్వనున్నట్లు తెలిపారు. సౌభాగ్య లక్ష్మి ద్వారా అర్హులైన ప్రతి మహిళకు రూ.3వేల రూపాయలు పథకం అన్నారు. రైతుబంధు రూ.16 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే విధంగా ప్రతి ఒక్కరు కషి చేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా గ్రామం, తండాలో తిరుగుతూ మిగిలిన సమస్యలు ఎన్నికల తర్వాత పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, రైతు మండల కోఆర్డినేటర్ మంగపతి రావు, సర్పంచ్ పూలమ్మ మల్లేష్, ఎంపీటీసీ ఉదయమ్మ కొమురెల్లి, గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకి, బీఆర్ఎస్ శ్రేణులు గంగరాజు, శ్రీను, బిచ్చా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణ తరగతులకు అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలి: కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎన్నికల శిక్షణా తరగతులకు విధులను కేటాయించిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం ఐడి ఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులో నిర్వహించే ఎన్నికల శిక్షణా తరగతులకు విధులు కేటాయించిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా స్కూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లను విడతలవారీగా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే అధికారులకు తగు సమాచారం పంపేలా బల్క్ మెసేజ్ ప్రక్రియను వినియో గించు కోవాలని ఈ డిస్టిక్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు . ఈ సమావేశంలో జెడ్పి డిప్యూటీ సీఈఓ నర్మద సిపిఓ స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్ ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కార్యకలాపాలను పర్యవేక్షించిన కలెక్టర్

ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల కార్యకలాపాల విభాగాన్ని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో కలిసి శనివారం సందర్శించి పర్యవేక్షించారు. కాల్ సెంటర్, సి విజిల్, సోషల్ మీడియా, మీడియా ధ్రువీకరణ మోనిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ల నిర్వహణ తీరును కలెక్టర్ సందర్శించి పర్యవేక్షించారు. 24/7 గా ఈ విభాగాలు పనిచేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బందికి సలహాలు ఇస్తూ అవగాహన పరచాలన్నారు.సిబ్బంది విధుల సమయాలను తప్పక పాటించాలన్నారు.విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఝాన్సీ యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-పెద్దవంగర



పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికష్ణ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కొరిపల్లి గ్రామంలో పార్టీ అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలోని పేద ప్రజలు అభివద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పార్టీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్ర ఉపేందర్, ఎర్ర అనిల్, ఎర్ర సురేష్, ఎర్ర చందు, ఎర్ర నవీన్, ఎర్ర చరణ్, వెలిశాల గణేష్, రంగు రమేష్, కలకోటి వెంకన్న, ఉట్ల రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, రంగు కొమురయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి రూ.లక్ష 116 ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్‌కు యువత యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, యువత యూత్ క్లబ్ , కాంగ్రెస్ పార్టీ తరపున రమేష్ కూతురు వివాహానికి రూ. లక్ష 116 నగదును శనివారం అందజేశారు. ఈకార్యక్రమంలో యువత క్లబ్ అధ్యక్షుడు అరిగే విజేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయ కులు నలకుర్తి ఉప్పలయ్య, పలుస వెంకన్న, కట్ల పాపయ్య, తండా శ్రీనివాన్, పబ్బతి రాజేందర్ గౌడ్, తండ సంపత్, ఎండి షబ్బీర్, పలుస రాకేష్ గౌడ్, తండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ ఆశీర్వాద సభ ను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-నెల్లికుదురు

జిల్లా కేంద్రంలో కేసీఆర్ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు వారి రుణం తప్పక తీసుకుంటామని జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి , ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్‌లు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ సభకు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారని, ఈ సభకు అనుకున్న దాని కంటే ఎక్కువ మంది కార్యకర్తలు తల్లి రావడం శంకర్ నాయక్ గెలుపుకు శుభ సూచికమన్నారు. అనంతరం ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ 39వ జన్మదిన వేడుకను పురస్కరించుకుని కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రహిమాన్, ఏంపీటీసీల ఫారం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, ఎర్రబెల్లి గూడెం పిఎసిఎస్ చైర్మన్ పొనుగోటి దేవేందర్ రావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ గుగులోతు బిక్కు నాయక్,. నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మంద అశోక్, పాశం రమేష్, కొమ్ము సందీప్ పటేల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్ గెలుపును ఎవరు ఆపలేరు

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ అసెంబ్లీ బరిలో ఏడోసారి పోటీ చేస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపును ఎవరు ఆపలేరని బి ఆర్ ఎస్ మరిపెడ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అంతకుముందు వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని మొదలుపెట్టారు. 15 వార్డులలో ఒకేసారి ఇంటింటా కరపత్రం పంచుతూ విస్తత ప్రచారం చేపట్టారు. వివిధ వార్డులలో ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర కుమారి, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, శ్రీనివాస్ నాయక్, రేఖ లలిత వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి భద్రయ్య, ఊరుగొండ శ్రీనివాస్డ, కిషన్ నాయక్, హత్తీరామ్ నాయక్, ఎడెల్లి పరుశురాములు, బయ్య బిక్షం, కౌసల్య గణేష్ధి,, తరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
ఆదివారం | అక్టోబర్ 29, 2023 | www.navatelangana.com

అమరుల త్యాగాలు వృధా కావు: డీసీపీ సీతారాం

నవతెలంగాణ-జనగామ



శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మతి చెందిన పోలీసు అమరవీరుల త్యాగాలు వధా కావని జనగామ వెస్ట్ జోన్ డిసిపి సీతారాం అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని ఎన్ఎంఆర్ గార్డెన్ లో జనగామ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డీసీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో యువతతో పాటు సివిల్ పోలీసులు, బిఎస్ఎఫ్ జవాన్లు 100 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల్లో మమేకమై ఉంటారన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వచ్చాక పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యారు అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎంతోమంది పోలీసులు అమరులయ్యారన్నారు. వారి త్యాగాలకు వెలకట్టలేమన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏసీబీ దేవేందర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు సజన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కోసం
ఫారం-12(డి) సమర్పించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పోస్టల్ బ్యాలెట్ కోసం అవకాశం కలిగి ఉండి, దానిని వినియోగించుకోవల్సిన వారు నవంబర్ 7వ తేదీ లోపు నిర్ణీత ఫారం-12(డి) భర్తీ చేసి సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 80 సంవత్సరాలు పై బడిన సీనియర్ పౌరులకు, 40 శాతం పైగా అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు, కోవిడ్ పాజిటివ్ ఉన్న వారికి ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని పేర్కొన్నారు. అత్యవర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఇచ్చిందని తెలిపారు. వచ్చే నెల 7వ తేదీ లోపు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించే ఫారం-12 (డి)లను మాత్రమే పరిగణనలోకి తీసుకొని పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. పారం-12(డి) ధరఖాస్తులను నోడల్ అధఙకారి నుండి రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి పొందవచ్చని, ఎన్నికల సంఘం పోర్టల్ నుండి కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఒక సారి పోస్టల్ బ్యాలెట్ కోసం నిర్ణీత ఫారం ద్వారా ధరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోను పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్ళి ఓటు వేసే అవకాశం ఇవ్వరని, ఓటరు జాబితాలో వారి పేరును పోస్టల్ బ్యాలెట్ కింద మార్కింగ్ చేయబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను
కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుంది: అభ్యర్థి కొమ్మూరి

నవతెలంగాణ-నర్మెట్ట



తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తుందని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు శనివారం నర్మెట్ట మండలంలోని గండిరామారం మాన్సింగ్ తండా దొంగల చిల్మి తండా, సూర్య బండ తండా లోక్యా తండా ఇసుక బాయి తండా, మచ్చు పహాడ్ గ్రామంల్లో కొమ్మూర్ ప్రతాప్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారం రా గానే తప్పకుండా అమలు చేస్తామని . స్థానికుడైన కొమ్మురిని గెలిపిస్తే జనగామ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్థానికేతులను గెలిపిస్తే జనగామ అభివద్ధి చెందని ప్రజలకు అందుబాటులో ఉండడని కొమ్మూరి అన్నారు, ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గంగం నరసింహారెడ్డి ఓ బీ సి సేల్ రాష్ట్ర కార్యదర్శి పరిదుల యాదయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి భుక్యా జయరాం నాయక్, , కిషన్ సేల్ మండల అధ్యక్షుడు చేవుల పర్శారాములు, మాజీ జెడ్పీటీసీ గాదె మోహన్ రెడ్డి, మచ్చు పహాడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంజయ్య మాజీ సర్పంచి కుమారస్వామి, అజనేయులు, కాంగ్రెస్ నాయకులు బండి అశోక్, మలకపేట మాజీ సర్పంచి బలసింగ్ నాయక్, ఏనుగుల రవీందర్ రెడ్డీ, యువజన నాయకులు గుండేటి చందర్ బుర్ర రాజు, నరేష్, , కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లోకి సిరిపురం ఎంపీటీసీ మాధవి కుమార్

నవతెలంగాణ-లింగాలఘనపురం



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో శనివారం లింగాలఘనపూరం మండలం సిరిపురం మాణిక్యాపురం గ్రామాల ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్ ని కడియం శ్రీహరీ అధ్వర్యంలో మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , ఎంపీపీ చిట్లా జయశ్రీ , మండల పార్టీ అధ్యక్షులు బస్వగానీ శ్రీనివాస్ , సర్పంచ్ మర్రి లక్ష్మి భాస్కర్ , గ్రామశాఖ అధ్యక్షులు బస్వ మల్లేష్ తదితరులు ఉన్నారు.

రైతుబంధును అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీకి పరాకాష్ట: బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా

నవతెలంగాణ- బచ్చన్నపేట



రైతు బంధు, రైతు భీమాలను అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీ అవలింబలించబోతుందని ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గం అభ్యర్థి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తమ్మడపల్లి, చిన్న రామ చర్ల పోచన్నపేట లో ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మాట్లాడుతూ 24 గంటల కరెంటు ఇచ్చి ఇక్కడి బీడు భూములను పచ్చని భూములుగా మార్చిన ఘనత కేసిఆర్ ది అని అన్నారు. 2014 కంటే ముందు ఉన్న తెలంగాణ ఎట్లుండే ఇప్పుడు ఎట్లుండే అని ప్రజలు ఆలోచించాలన్నారు. రాష్ట్రంలోనే జనగామ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ కార్డారుగా గుర్తించి ఇక్కడి పరిశ్రమలు ఎంతో అవసరం ఉన్నాయని కేసీఆర్ ఆలోచించారన్నారు. ఈసారి వచ్చే ప్రభుత్వంలో జనగామ ప్రాంతాన్ని సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ లో మాదిరిగా తయారు చేయడానికి కెసిఆర్ ఫుల్ కున్నారనీ అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు. ఈ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడానికి తను పూర్తి గా నిమగ్నమవుతాయన్నారు. ఈ సందర్భంగా పోచన్నపేట గ్రామం నుండి వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ బోదకొండ వెంకటేశ్వర్లు, నాయకులు మండల శ్రీరాములు, జిల్లా రైతు కోఆర్డినేటర్ ఇరి రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, గుర్రపు బాలరాజు మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్ర రెడ్డి, ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య, అలాగే వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

యశస్విని రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి

● అయ్యంగారిపల్లి
బీఆర్ఎస్ నాయకులు, ఉపసర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక



నవతెలంగాణ-పాలకుర్తి

యశస్విని రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలని పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. శనివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని అయ్యంగారిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముస్కు కమలాకర్ , ఉపసర్పంచ్ గోనె వెంకటలక్ష్మి దామోదర్, వార్డ్ సభ్యులు వడ్లకొండ అశోక్,మాజీ వార్డ్ సభ్యులు పొన్నాల వెంకన్న, వడ్లకొండ ఆంజనేయులు గౌడ్, నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు మహేందర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ ముస్కు సుధాకర్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డి. సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విద్యావంతులైన యశస్విని రెడ్డిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని కార్యకర్తలు పార్టీ ప్రవేశపెట్టిన 6 పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,కాంగ్రెస్ తోనే అభివద్ధి సాధ్యమన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్: ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్. అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనేనని మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడం కెసిఆర్ పాలనకు నిదర్శనం ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆరోపించారు. శనివారం మండల పరిధిలోని కిస్టగుడెం ,డికెతండా ,నాగారం గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గ్రామ ప్రజలు మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని మాకు కిష్టగూడెం నుండి డీకే తండ వరకు సరైన రోడ్డు సౌకర్యం లేదని ఇండ్లు కట్టేయలేదని ,విద్యార్థులకు సరైన పాఠశాల కూడా లేదని ప్రభుత్వా దావఖాన కూడా లేదు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని ఆనాడు కాంగ్రెస్ సమయంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్ల లోని ఉన్నాము కేసిఆర్ ఒక్క ఇల్లు కూడా కట్టియలేదు అని తెలియజేయడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సింగపురం ఇందిరా మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కట్టిన ప్రాజెక్టులు ఎలాంటి సమస్యలు లేదు కానీ ఐదేళ్ల కిందట కెసిఆర్ మానస పుత్రిక కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు పీలర్లు కుంగిపోవడం టిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యపు పాలనకు నిదర్శనం. అధిక దళిత సామాజిక వర్గం ఉన్న ఈ నియోజకవర్గంలో దళిత బందుకు దరఖాస్తు చేసుకున్నాం లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేయడమే తప్ప వారికి దళిత బందు ఏ ఒక్కరికి ఇవ్వలేదు వారు ఇచ్చిన డబ్బులకు మిత్తి కట్టలేక కుటుంబ సమస్యలతో తలెత్తి వారి జీవితం అగమ్య గోచరంగా మారింది బీసీలకు బిసి బంధువు అని చెప్పి అందులో అన్ని కులాల వారికి ప్రాతినిధ్యం లేకుండా కేవలం కొన్ని కులాల వారిని ఇచ్చి మిగతా కులాల వారిని కించపరిచిన కేసీఆర్ కు రాని రోజులలో బుద్ధి చెప్పాలని ఇక్కడ టిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిని కడియం శ్రీహరి కూడా కెసిఆర్ నియంతలాగా ఆనాడు టిడిపి హాయంలో మంత్రిగా పనిచేసే తెలంగాణ ప్రభుత్వంలో కూడా మంత్రిగా పనిచేసి నియోజకవర్గంనికి మంజూరు టెక్స్టైల్ పార్క్ పక్కన నియోజవర్గం పాలకుర్తికి తరలిపోతున్న నిమ్మకు నిరుత్తనట్టు ఉండి మళ్లీ ఇప్పుడు అవకాశం ఉండి అభివద్ధి చేస్తానన్నాడు చాలా విడ్డూరంగా ఉంది ముందుగా తరలిపోయిన టెక్స్టైల్ పార్క్ గురించి అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ హామీ ఇచ్చిన గన్పూర్ నియోజకవర్గంలో లేదర్ ఫ్యాక్టరీ గురించి నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి హామీ ఇస్తారో చెప్పాల్సిన అవసరం ఉంది .ఈకార్యక్రమంలో సర్పంచ్ లు భాస్కర్, విజయమనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, దీలిప్ రెడ్డి,అనిల్, నీలం మోహన్, రజిత ఉపేందర్ , ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు తక్షణమే ఆపాలి: సీఐటీయూ

నవతెలంగాణ-పాలకుర్తిరూరల్



అమెరికా. బ్రిటన్. జర్మనీ. ఫ్రాన్స్ వంటి పశ్చిమ దేశాల అండతో అక్టోబర్ 7 నుండి ఇజ్రాయిల్ పాలస్తీనా పై సాగిస్తున్న యుద్ధకాండను అమానుష దాడులను తక్షణమే ఆపాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో సిఐటియు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజు అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ గత 20 రోజులుగా ఇజ్రాయిల్ పాలస్త నాపై గాజాను కేంద్రంగా చేసుకొని బికార వైమానిక దాడులతో యుద్ధకాండను కొనసాగిస్తుందని. ఇజ్రాయిల్ అమానుష దాడుల్లో 2 వేల మందికి పైగా చిన్నారులతో సహా సుమారు 6000 మంది మత్యువాత పడ్డారని. 78,000 మంది తీవ్రంగా గాయపడ్డారని. దాదాపు 10 లక్షల మంది శరణార్థులుగా మారారు. . ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో బాధిత పాలస్తీనా ప్రజానీకానికి కార్మిక వర్గం సంఘీభావం తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏనగతాల వెంకన్న, గాదపాక కొమురయ్య, ఎండి ఫరీద్, గాదపాక ఎల్లయ్య, సిహెచ్ పరమేష్, ఏ సమ్మయ్య, కే అశోక్, ఏ నాగరాజు, పి భాస్కర్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-తాడ్వాయి



వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 75 సీట్లు గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలో దామరవాయి, పంభాపూర్, వెంగళపూర్ గ్రామాల నుంచి బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బాదె నర్సింహులు, ముత్తినేని లక్ష్మయ్యల సమక్షంలో చేరారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముజఫర్ హుస్సేన్, ఆర్రెం లంచు పటేల్, తాడ్వాయి స్థానిక సర్పంచి ఇరుప సునీల్ దొర, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు, కాటాపూర్ మాజీ సర్పంచ్ లంజపెల్లి నరసయ్య, డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, కారంగుల రాంబాబు, పాక రాజేందర్, ఆకుల సమ్మయ్య, గంట సాయి రెడ్డి, తండాల శ్రీను, మొక్క దుర్గయ్య, రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-ములుగు

ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి.శనివారం ములుగు పట్టణంలో కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ అనుమల సురేష్ శిరీష, కాంగ్రెస్ కు చెందిన యువ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ, సుభిక్ష పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు బీఆర్ఎస్ లో చేరిన నాయకులు తెలిపారు. పేదింటి బిడ్డ, ప్రజాసేవను వారసత్వంగా అందుకున్న పోరాట యోధుడి కూతురు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా తాము పని చేస్తామన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే సీతక్క నియోజకవర్గాన్ని పట్టించుకోవడంలేదని సోషల్ మీడియాలో పబ్లిసిటీ తప్ప నియోజకవర్గానికి, నియోజకవర్గంలోని పేదలకు చేసింది ఏం లేదని వారు ఆరోపించారు. అందుకే తమ బీఆర్ఎస్ లో చేరుతున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి మాట్లాడుతూ ములుగులో బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఇప్పటికే ఖరారు అయిపోయిందని చెప్పారు. సీతక్క ఫేక్ సహాయ కార్యక్రమాలు పబ్లిసిటీ స్టంట్లు ప్రజలందరికీ తెలిసిపోయాయన్నారు. రాబోయే రోజుల్లో మరింతమంది కాంగ్రెస్ నాయకులు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో.. కొనుకటి రవీందర్, పోశాని సాయి, బుద్దుల నవీన్, బుద్దుల ప్రవీణ్, చాగంటి మల్లేష్, బానోత్ స్వామి, తప్పిడి శివ, షేక్ పాషా, బజ్జల ఓదెలు.,యాదండ్ల కుమార్, మర్రికుక్కల రాజు, సోల తరుణ్,గుగులోత్ శివ, వెనకొల్లు సుధాకర్, అంబాలా రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, సీనియర్ నాయకులు కాకి పురుషోత్తం, మెర్గు సంతోష్, గజ్జి నగేష్, అరుణ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్తగా ఆక రాధాకృష్ణ

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కర్తగా మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆక రాధాకష్ణను నియమించినట్లు కాంగ్రెస్ శ్రేణులు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. మండల ప్రజలకు సూపరిచితుడైన రాధాకష్ణను సమన్వయ కర్తగా నియమించాలని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క చేసిన సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ నియమించినట్లు వారు తెలిపారు.



కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలి: ఎమ్మెల్యే సీతక్క

● కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-ములుగు

కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతున్నా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత,ఎమ్మెల్యే సీతక్క తెలిపారు.కొత్త గూడ మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ1 హాలవత్ సలికి - సురేష్ అదే విధంగా పసువుల గట్టయ్య,రామ టెంకి ప్రభాకర్,బిఆర్ఎస్ దుర్గారం గ్రామ కమిటీ అధ్యక్షులు జంగా ఎల్లయ్య, చింత కాయల నర్సయ్య,పోలబోయిన నర్సయ్య, రెగురి రాజు,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతల పుడి నరేందర్, పోట్ల పూర్ గ్రామ మాజీ సర్పంచ్



వెంకట నారాయణ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత,ఎమ్మెల్యే సీతక్క ములుగు జిల్లా కేంద్రంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,బ్లాక్,మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలి



● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు , ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలలో పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్లు డి. వేణు గోపాల్, డి ఎస్ వెంకన్న లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.వివి ప్యాట్లు ప్రజలకు మరింత భరోసా కలిగించేందుకు భారత ఎన్నికల కమిషన్ 2017 నుంచి వాడకలోకి తీసుకుని వచ్చిందని, ఈవిఎం యంత్రాలకు వివి ప్యాట్ల కనెక్షన్ పకడ్బందీగా చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎంత్రాలను పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే నమ్మకంతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు.మొదటి రోజు 450 మంది హాజరు కావాల్సి ఉండగా, 426 మంది హాజరు అయ్యారని మొదటి రోజు హాజరు కానీ 24 మంది రెండో రోజు సోమవారం శిక్షణా కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలని లేని యెడల చర్యలు తీసుకోబడునని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు విజయ భాస్కర్, సలీం , రవీందర్, రమాదేవి, జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లంగదొంగలకు ఓటేస్తే రైతుబంధు రాదు.. ప్రజాక్షేత్రంలో ఉండి అభివృద్ధి చేస్తాం

● వెంకటాపూర్ బంజారా సమ్మేళనంలో

బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు

లంగదొంగలకు ఓటేస్తే రైతు బంధు రాదని ములుగు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఈసందర్బంగా ఆమె శనివారం వెంకటాపూర్ మండలంలో సుమారు 2 వేల మందితో ఏర్పాటు చేసిన బంజార సమ్మేళనంలో మాట్లాడుతూ జాతీయ నాయకులమని చెప్పుకునే వాళ్లకు ఓటేస్తే గెలిచాక చత్తీస్‌ఘడ్, ఢిల్లీ తిరుగుతారని, మేం గల్లీలో ఉండి పని చేస్తాం ప్రతి తండా వాసులికి పక్కా ఇల్లు నిర్మాణం చేశాకే నేను ఇల్లు కట్టుకుంటా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రచారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాది కుటుంబ అనుబంధమని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు పేదవాళ్ల ఇళ్ళకు వెళ్లారో గుండెమీద చేయి వేసుకొని చెప్పాలని, బలిసిన వాళ్ళ ఇళ్లకే వెళ్లారని ఆరోపించారు. ఇంకా ప్రజలను అభివృద్ధి చేస్తానంటూ మభ్యపెడుతూ కాలం గడుపుకుంటారని విమర్శించారు. రైతుబంధు



ఇవ్వడం దుబారా అంటున్నారని ఈ దుర్మార్గులు మాటలను బట్టి చూస్తే కాంగ్రెస్ వాళ్లకు రైతులంటే ఎంత చులకన అర్థమవుతుందన్నారు. అభివృద్ధి చేస్తానంటూ ప్రజలను మభ్యపెడుతున్న వాళ్లే దర్జాగా తిరుగుతుంటే కొండంత ప్రజాబలం ఉన్న నాకు ధైర్యంతో ముందుకెళ్లాలని పిస్తుందన్నారు. వెంకటాపూర్ మండల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు మాట్లాడుతూ 50 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ జైలు , బైళ్లతోనే గడిచాయని ప్రజలకు చేసింది ఏమీ లేదని అయన విమర్శించారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన బడే నాగజ్యోతిని గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. లంబాడ తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించిన ప్రభుత్వం బిఆర్ఎస్ దే అన్నారు అర్థ చేరు సారా వెయ్యి రూపాయలు ఇస్తే లంబాడాల అమ్ముడుపోయి ఓటే స్తారన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీకి గిరిజనులపై ఉన్న చులకన భావం బయటపడిందన్నారు. అభివృద్ధి చేస్తానంటూ ప్రజలను మభ్యపెడుతున్న వాళ్లే దర్జాగా ముందుకు వెళుంటే కొండంత ప్రజాబలం ఉన్న నాకు ధైర్యంతో ముందుకెళ్లాలనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రమణారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు దేవ్ సింగ్, ఎన్నికల సమన్వయ కమిటి సభ్యులు భూక్య దేవుసింగ్, దివంగత నేత మాజీ మంత్రి వర్యులు చందులాల్ తనయుడు ధరమ్ సింగ్, అర్జున్ నాయక్, మూడు తిరుపతి అజ్మీరా సదన్లాల్ పోరిక జగన్, జాటోతు జగరం గణేష్ అజ్మీరా రాజు రవి అట్మార్ భానోత్ కిషన్ పో రిక రఘువీర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

రూ.500 కోట్ల మేర అటవీ ఉత్పత్తులు సేకరించాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

రాష్ట్రావ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.500 కోట్ల మేర అటవీ ఉత్పత్తులను సేకరించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు జీసీసీ జనరల్ మేనేజర్ సీతారాంనాయక్ తెలిపారు. శనివారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఏటూరునాగారం జీసీసీ డీవిజన్ పరిధిలోని మహాదేవ్‌పూర్, నర్సంపేట, ఏటూరునాగారం, ములుగు, వెంకటాపురం(కె) మండలాల్లోని ఉద్యోగులతో అటవీఫలాలపై అవగాహన సదస్సు, ధరలు నిర్ణయించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కొంత మంది దళారులు గిరిజనులకు మాయ మాటలు చెప్పి విలువైన అటవీఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలించి అధిక లాభాలు పొందుతున్నారన్నారు. అలాంటి దళారులను అరికట్టి అటవీఫలాలు గిరిజనులకు చెందే విధంగా వారు సేకరించిన అటవీ ఉత్పత్తులను జీసీసీకి వచ్చే విధంగా పక్కా ప్రణాళికను చేపట్టామన్నారు. మారుమూల గ్రామాల్లోకి జీసీసీ ఉద్యోగులు, సిబ్బంది వెళ్లి గిరిజనులు సేకరించిన అటవీఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. మనం ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. అనంతరం సొసైటీల వారీగా ఉద్యోగులను వారి లక్ష్యాలు ఎక్కడి వరకు చేరుకున్నారని ఆయన ఆరా తీశారు. సమావేశంలో ఏటూరునాగారం జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్‌లు దేవ్‌సింగ్, శ్రీనివాస్, హరిలాల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | అక్టోబర్ 29 2023 | www.navatelangana.com

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-గణపురం



గణపురం పోలీస్ స్టేషన్ ను శనివారం భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే ఆకస్మిక తనిఖీ చేశారు అనంతరం మండల కేంద్రంలోని పాఠశాలలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్ పరిశీలించారు అనంతరం చెంచు కాలనీకి వెళ్లి చెంచు కాలనీ ప్రజలతో మాట్లాడారు రానున్న ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా తమకు ఇష్టం అయినవారికి ఓటు వేసి తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని సూచించారు ఏదైనా ఇబ్బంది వచ్చిన ఎలాంటి ప్రలోభాలకు గురిచేసినట్లయితే 100 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐ వేణుచందర్ ఎస్సై మచ్చ సాంబమూర్తి పాల్గొన్నారు.

అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అందుకు రాబోయే రోజుల్లో పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం మండలంలోని అమ్మగార్డెన్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధి తప్ప ఈ తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎంతో మంది యువకులు ప్రాణ త్యాగాలు చేసుకుంటే సోనియాగాంధీ కనికరించి తెలంగాణ రాష్ట్రం ఇస్తే కెసిఆర్ అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టి అప్పుల తెలంగాణగా మార్చాడన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగించిన బిఆర్ ఎస్ పార్టీని తరిమికొట్టడానికి ప్రజలంతా ఏకమై నాయకులకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి విషయాన్ని అమలు చేస్తుందన్నారు.గతంలో రెండు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి తక్కువ మెజార్టీతో ఓటమి పాలైన నాకు ఒక్క సారి అవకాశం ఇచ్చి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గ అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేస్తానని హామీ ఇచ్చారు.పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. దేశానికి రాష్ట్రానికి పట్టిన పీడ పోవాలంటే కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పోయి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం వివిధ పార్టీల నుండి గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,కాంగ్రెస్ నాయకులు,మాజీ పిఏసీఎస్ చైర్మన్ పోలునేని లింగారవు, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, టౌన్ అధ్యక్షుడు రమేష్, నాయకులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది శిక్షణకు హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 31న జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 నకు సంబంధించి ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, పోలింగ్ సిబ్బంది సకాలంలో హాజరు కావాలని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ డిజి స్కూల్, బాలాజీ టెక్నో స్కూల్, మాంటిస్సోరి స్కూల్, జడ్పీహెచ్ఎస్ భూపాలపల్లి, నందు జిల్లాలో గల మొత్తం ఎన్నికల సిబ్బంది 1027 మందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమానికి పోలింగ్ సిబ్బంది సకాలంలో హాజరు కావాలనీ, హాజరుకానియెడల



(ఆర్‌పి) ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఎన్నికల నిబంధన మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కోసం లేటెస్ట్ ఓటర్ కార్డు జిరాక్స్ , 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకొని రావాలని తెలిపారు.

నడవలేని వారికి ఇంటి వద్ద నుండే ఓటు వేసే అవకాశం

నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా లోని నడవలేని వ్యక్తులు, 80 సంవత్సరాలపైబడిన వృద్ధులకు, వికలాంగులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఫామ్ 12 డి ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఎవరైతే పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న వారు, 80 ఏళ్లు నిండిన వృద్ధులు వికలాంగులకు వారి ప్రాంతంలోని బిఎల్ఓలు ఫామ్12డి నీ అందిస్తారని ఒకవేళ వారికి 12 డి ఫామ్ అందక పోతే వారి మండల తహశీల్దార్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తులు పొందాలని సూచించారు. ఇందుకు క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు సహకరించాలన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి : గండ్ర జ్యోతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రతి కార్యకర్త గడపగడపకు వివరించాలని బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శనివారం మండ లంలోని రంగాపురం, పాత ఇస్సిపేట, ఇస్సిపేట, చింతలపల్లి, మెదరమెట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన ప్రతి ఎన్నికల్లో గండ్ర వెంకటరమణారెడ్డికి మొగుళ్ళపల్లి మండలం భారీ మెజారిటీలను అందించిందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మరింత భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు. కేసీఆర్ నాయకత్వంలో నిర్ణిత సమయంలో ప్రాజెక్ట్ లను నిర్మించుకుని రైతుల వ్యవసాయ అవసరాలకు సాగునీరు అందించి ఈ రోజు దేశంలో పంటల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నపూర్ణ రాష్ట్రంగా ఏర్పడిందన్నారు. రైతులకు ఉచితంగా 24గంటల నాణ్యమైన విద్యుత్తు, రైతు పంట పెట్టిబడి సహాయం కింద ప్రతిఏటా రూ.10వేలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర మన్నారు. బిజెపి కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో రూ.1000 లకు మించి ఏ విధమైన పెన్షన్ ఇవ్వడం లేదని, దేశంలో వితంతులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు అత్యధికంగా రూ.3016లు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని, ఆసరా పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరు బి.ఆర్. ఎస్



కార్యకర్తలు అందరూ విస్తతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఇటీవల ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని ప్రతి అంశాలను పూర్తిస్థాయిలో అమలు చేసే నాయకుడు మన కేసీఆర్ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తిచేసుకుని మళ్లీ ఎన్నికలకు వచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని ప్రతి పథకాన్ని గడపగడపు తిరిగి ప్రజలకి కార్యకర్తలు వివరించాలని సూచించారు. నియోజకవర్గంలో పాపం పేరుతో వస్తున్న నాయకులను ప్రశ్నిం చాలని అబద్ధపు ప్రచారాలు, దొంగ వాగ్దానాలు, మోసపూరిత మాటల ను ప్రజలు నమ్మరని కార్యకర్తలను, నాయకులు ప్రతి క్షణం కంటికి రెప్పలా కపడుకుంటున్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎఎంసి చైర్మన్ కొడారి రమేష్,పిఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగ రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

భూపాలపల్లి టౌన్ : నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి రానున్న ఎన్నికల్లో మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ కోరారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీ నాలుగవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాల తో ప్రజలు సుఖ సంతోషాలతో వున్నారని తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భూపాలపల్లిలో ఎమ్మెల్యే జిఎంఆర్ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టి నిరుద్యోగులకు ఉపాధి మార్గాలు చూపిన ఘనత రమణారెడ్డి కె దక్కుతుందన్నారు. అభివద్ధి చేసే రమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పార్టీ అధ్యక్షులు కటకం జనార్ధన్ కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, నెరవట్ల కమల, వేముల మల్లేష్ గౌడ్, తాళ్లపల్లి నర్సయ్య, ముస్లిం సంచర జాతుల వెనుకబడిన జాతుల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్, రమేష్, ఆరిఫ్, రఫిక్, బుర్ర రాజ్ గౌడ్, శ్రీకాంత్ పటేల్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఉత్తమ సేవలందిస్తా : పుట్ట మధుకర్

నవతెలంగాణ-కాటారం

కష్టపడి గెలిపిస్తే ఐదేళ్లపాటు ప్రభుత్వ పథకాలతో పాటు సొంతంగా సేవలందిస్తానని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ బి ఆర్ ఎస్ మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన టిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంనికి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్పర్సన్ శ్రీహర్షినిరాకేష్ హాజర య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తనును గెలిపిస్తాయని, అభివద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ప్రజలను నమ్ముకుని ముందుకెళ్తున్నానని ప్రజలే తనను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ కేంద్రంతోపాటు కాటారంలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటుచేసి ఈ ప్రాంత అభివద్ధికి మరింత సమయాన్ని కేటాయిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గానికి వచ్చే 3వేల ఇండ్ల తో పాటు మరో రెండు వేల అదనంగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి సంవత్సరం పేద కుటుంబాలకు చెందిన అమ్మాయి, అబ్బాయిలకు సొంత ఖర్చులతో ఉచిత వివాహాలు చేయిస్తానని పేర్కొన్నారు. హైదరాబాదులో చదువుకొనే, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థి విద్యార్థులకు ఉచిత హాస్టల్, భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కరు నాగయ్య, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, యూత్ అధ్యక్షులు కిరణ్, మంథని డివిజన్ అధ్యక్షులు భూపెల్లి రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కుడుదల రాజబాబు, సగ్గెం రాజేష్, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ దెబ్బట స్వామి, దెబ్బెట రాజేష్, ఎంపీటీసీలు బండం రాజమణి, బాసాని రవి, శ్రీ లక్ష్మీ చౌదరిలు పాల్గొన్నారు.



c m y k

బిజెపి నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని ఏడున్నదుల గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి సమైక్యంలో శనివారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని సాధారణంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ యూత్ సభ్యులు మండల ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, మద్దతు ధర పొందాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలో కావేరి, సింధు, వసుంధర ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని, తాలు లేకుండా తూర్పార పట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. కొనుగోలు దారులు, రైతులు సమన్వయంతో వ్యవహరించి ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ క్రిష్ణ, ఆర్ఐ శ్రీనివాస్, ఏపీఎం ఈ. రమేష్, సీసీ కనకం చందర్, వీఓఏలు సరిత, నీరజ, తిరుమల, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం

సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొత్తపల్లి , నవాబుపేట గ్రామంలో పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి కి మద్దతుగా గడప గడప ప్రచారానికి హాజరైన భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీనర్గాలకు పార్టీ ఆసరా గా నిలిచింది.ఇవాళ హైదరాబాద్ నడ్డిబొడ్డున అన్ని కుల సంఘాలకు ఆత్మ గౌరవ భావనలకు స్థలాలు ఇచ్చి భవనాలు కూడా నిర్మాణం చేపడుతున్నాం. గీత , చేనేత కార్మికులకు పరికరాలతో పాటుగా 50 సంవత్సరాలకే పించన్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే. కుల వతుల సమరక్షణే..ధ్యేయంగా ఇవాళ లక్ష రూపాయల స్కీమ్ పెట్టుకున్నాం. 10 లక్షలకు పైగా పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలు చేసిన పార్టీ భారాస అని అన్నారు..బడుగు బలహీనర్గాలకు పెద్దపీట వేసిన పార్టీ భారాస పార్టీ, కుల వత్తులు , కుటీర పరిశ్రమలకు అండగా నిలిచిన భారాస పార్టీ కడియం శ్రీహరి కి బహుజనులు ఆశీర్వాదం ఇవ్వాలి. వారితో పాటుగా జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్ , ఎంపీటీసీ తీగల సిద్దు గౌడ్ , సర్పంచ్ తుంగ స్రవంతి , ముతినేని ఉపేందర్ , జగ్గిలపూరం యాదగిరి , రాము తదితరులు ఉన్నారు .

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-బచ్చన్నపేట

కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఇందిరామ రాజ్యాన్ని తెచ్చుకోవాలని మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నల్లగొని పుష్ప బాలెక్షన్ గౌడ్, కోడూరు మహాత్మాచారి, దాచేపల్లి రాజయ్య, గోలి బుచ్చిరాజు లు కార్యకర్తలతో కలసి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీలను గడప గడపకు తెలియజేస్తూ కుటుంబంలోని ప్రతి ఒక్కరికి వివరించారు. జనగామ జిల్లా అభివృద్ధి చెందాలంటే జిల్లాకు చెందిన వ్యక్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరు ప్రతాపరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి జిల్లాను అభివృద్ధి పరచుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిడ్డిగ రమేష్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్ ను ఆదరించండి

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మొదటగా మండలానికి వస్తున్న సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మద్ది రాజేష్ మాజీ ఎంపిటిసి పాశం వీరన్న పిఎసిఎస్ డైరెక్టర్ రావుల సతీష్ కోరినట్లు తెలిపారు ఆదివారం మండల కేంద్రానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మురళి నాయక్ రావడం సంతోషంగా ఉందని అన్నారు మురళి నాయకుని గెలిపించుకొని పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడేందుకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు ఆదివారం వస్తున్నందున అతనికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికి ఆశీర్వదించే కార్యక్రమాన్ని తీసుకోబోతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య నాయకులు పులి వెంకన్న చిన్నబోయిన శ్రీనివాస్ బాబురావు బండి గుట్టయ్య మల్లేశం తో పాటు కొంతమంది ఉన్నారు.

కెసిఆర్ సభను
విజయవంతం చేసిన ఇనుగుర్తి మండల ప్రజలకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఇనుగుర్తి మండల ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి బీఆర్ఎస్ పార్టీకి కేసీఆర్ కు మద్దతు తెలిపారని, అనుకున్న దానికంటే రెట్టింపు స్థాయిలో బహిరంగ సభకు ప్రజలు హాజరై బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపారని, ఈ విషయాన్ని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు జీర్ణించుకోలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఎలక్షన్ ఇంచార్జ్ జాటోత్ హరీష్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఈనెల 27న జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ఇనుగుర్తి మండల లోని చుట్టుపక్కల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు మూడు గంటల పాటు కూర్చోవడం చూస్తుంటే ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారన్న సంకేతం ఇచ్చారన్నారు. మహబూబాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ ను అత్యధిక మెజార్టీతో మండలంలో ఐదువేల మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, కేసముద్ర మండలం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఉప సర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్, లాలు తండా సర్పంచ్ జాటోత్ రామన్న, ఎంపీటీసీలు మాలోతు మంజుల మంగ్య నాయక్, పింగిలి రజిత శ్రీనివాస్, లాలు తండా గ్రామపంచాయతీ అధ్యక్షుడు వీరు నాయక్, సట్ల బిక్షం, పప్పుల వెంకన్న ,నవనందుల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, యూత్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ దార్ల భాస్కర్, గుజ్జునూరి వెంకన్న,రమేష్, బూర రజనీకాంత్, పసునూరి శ్రీకాంత్, గోపందాస్ కష్ణ, కురెల్లి నాగరాజు మండల గ్రామ నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు బీసీలు వద్దా రెడ్డిల, రావుల రాజ్యమేనా

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని చినరామచర్ల గ్రామంలో జనగామ టిఆర్ఎస్ అభ్యర్థి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారానికి రాగా ఆ గ్రామంలో ప్రచారం జరుగుతుండగా గ్రామంలోని రెడ్డి కులస్తులకే ప్రచారంలో భాగస్వామ్యం చేశారని ఆ గ్రామానికి చెందిన కురుమ కులస్తులు కొంత ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలో గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్లు పార్టీకి చెందిన సీనియర్ నాయకులు గ్రామంలోని ఇన్చార్జిలపైన తీవ్రంగా మండిపడ్డారు. టిఆర్ఎస్ పార్టీలో రెడ్డిల రాజ్యమేనా బీసీలకు చోటు ఉండదా అని వారు కొంతసేపు గలాటా నిర్వహించారు.

ఐకెపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలం లోని బొమ్మకూర్ అమ్మపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లని జై సంతోషిమాత మరియు శ్రీ సంతోషి మాతగ్రామ సంఘంల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ మాదారపు రవి కమ్యూనిటీ కోఆర్డినేటర్లు బత్తిని యాదగిరి,కవిత కుమార్ సిసి వివోఏలు బాలచందర్ స్వర్ణలత రోజా గ్రామ సంఘం సభ్యురాలు కమిటీ మెంబర్లు రైతులు పాల్గొనడం జరిగింది.

ఆధ్యాత్మిక సారంతో అవకాశం కల్పించండి: బీఆర్ఎస్ అభ్యర్థి కడియం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



నియోజక వర్గంలో కొన్ని చర్చీలకు ఆర్థిక సాయం చేశానని, ప్రజలకు సేవ చేసే విధంగా మౌళిక సదుపాయాలు అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శనివారం బేతెల్ ప్రార్థన మందిరం నిర్వాహకులు పాస్టర్ పాల్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన జీయాన్ ఫెస్టివల్స్ సందర్భంగా కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రైస్తవుల కోసం అనేక సంక్షేమ పనులు చేశానని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో స్మశాన వాటిక ఏర్పాటు కోసం మీప్రతినిదిగా సౌకర్యం అందిస్తానని అన్నారు. మిషనరీ సంస్థలు గత మాదిరి లేవని, మూతబడ్డాయని, గతంలో మిషనరీ సంస్థల ద్వారా మతాన్ని మూడుంగా వాడుతూ, రాజకీయ స్వార్థంతో వాడేవారి పట్ల కూడా మణిపూర్ ఏలాంటి వ్యవస్థలో పరిస్థితి రాదని అన్నారు. ఆగమగమమై ఎవ్వరూ కూడా ఓటు వేసే పనిలో ఖచ్చింతంగా వినియోగించుకోవాలని, యేసుక్రీస్తు పవిత్ర ప్రదేశాలని సందర్శించినాని పేర్కొన్నారు. అందరూ తనకు అవకాశం కల్పించే దిశగా సహకారం అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో దైవజనులు పాల్ రాజ్, సీనియర్ నాయకులు బూర్ల శంకర్, సోషల్ మీడియా గౌరవ అధ్యక్షులు మోగుదుం పురం కిషోర్, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

వింత వ్యాధితో బాధపడుతున్న ఆదివాసి విద్యార్థిని.. ప్రభుత్వం వైద్యం అందించి ఆదుకోవాలని వేడుకోలు

నవతెలంగాణ- తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం దట్టమైన అటవీ ప్రాంతంలోని బంధాల గ్రామపంచాయతీ లోని ఏజెన్సీలో, మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న 15 సంవత్సరాల ఆగబోయిన సంధ్య కు ఇటీవల జబ్బు చేసింది. ఈ ఆదివాసి చిన్నారి చిన్నతనంలోనే తండ్రి ఆగబోయిన నారాయణ మృతి చెందాడు. తల్లి ఆగబోయిన కళ, వారి తల్లిదండ్రుల ఇంటి వద్దనే (బంధాల) కూలీ,నాలి చేసుకుంటూ జీవనం సాగించుకుంటూ పిల్లలను చదివించుకుంటుంది. ఈ తరుణంలో గత సంవత్సరం ఆగబోయిన సంధ్య అనే ఈ పాపకు అనారోగ్యం పాలయింది. కొన్ని ప్రైవేటు ఆసుపత్రికి కూడా వైద్యం చేయించారు. అసలు ఏమి జబ్బు అనేది ఇంతవరకు నిర్ధారణ కాలేదు. భూత వైద్యం, చేతబడి వైద్యం చేయిస్తూ, ఆ ఆదివాసి విద్యార్థిని ప్రాణాపాస్థితికి చేరుకుంది. ఆదివాసి ఈ విద్యార్థిని మంచం నుండి లేవ లేని స్థితిలో ఉంది. వైద్యాధికారులు, సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పేద రికంలో మగ్గుతున్న ఆ విద్యార్థిని ఆధునిక మంచి వైద్యం అందించి, మూఢనమ్మకాలపై అవేర్నెస్ కల్పించి, ఆ ఆదివాసి విద్యార్థిని ప్రాణాలను కాపాడాలని ఆదివాసి గిరిజనులు, గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్ఎంపీలు తమ పరిధిని అతిక్రమించరాదు: డీఎంహెచ్‌వో



నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రామాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు తమ పరిధిని అతిక్రమించరాదని ములుగు జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు.ప్రతి శనివారం ప్రతి సబ్ సెంటర్ పరిధిలోని ఏదో ఒక గ్రామంలో చిన్న పిల్లలకి టీకాలు వేసే దినం దానిలో భాగంగా ఈరోజు గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుంపిల్ల గూడెం సబ్ సెంటర్ ని మరియు ఔట్‌రీచ్ సెషన్ నిర్వహిస్తున్న పాపయపల్లి గ్రామాన్ని డిఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య సందర్శించడం జరిగింది.పాపయ్యపల్లిలో జరుగుతున్న చిన్నపిల్లల్ని డిఎండిఓ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుకుమార్ వ్యాక్సినేషన్ జరుగుతున్న తీరని పరిశీలించారు. తర్వాత డాక్టర్ అప్పయ్య దుంపలగూడెంలోని ఆర్ఎంపీ లు ఎవరైనా క్లినిక్లు నిర్వహిస్తున్నారా అని కూడా ఆరా తీయగా బొబ్బ మధుసూదన్ రెడ్డి బోర్డు అమర్చి ఉండడం గమనించి తనిఖీ చేయగా అతను అందుబాటులో లేడు అతనికి మొబైల్ ద్వారా బోర్డును తీసివేయమని చెప్పడం జరిగిందన్నారు. తర్వాత ఉపేందర్ రెడ్డి ఇల్లును కూడా తనిఖీ చేసి ఏమైనా క్లినిక్ నడుపుతున్నాడని అడగగా ఇల్లు ఇల్లు తిరిగి వైద్యం చేయడం జరుగుతుందని ఎటువంటి క్లినిక్ నడపడం లేదని సమాధానం ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 10వ తారీఖున ఒక మహిళకు ఇంటి వద్దనే ఇంజక్షన్ చేయగా వికటించి మరణించిందని వారి తల్లిదండ్రులు మేడ సంధ్య , శ్రీనివాస్ ఫిర్యాదు చేశారని అడుగగా నాకేమీ తెలియదని సమాధానం చెప్పాడని అయినప్పటికీ ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ స్టేషన్ కి విచారణ నిమిత్తం ఫిర్యాదు చేస్తానని డిఎంహెచ్ఓ అప్పయ్య తెలియపరచడం జరిగింది. ఆర్ఎంపీలు తమ పరిధిలో మాత్రమే వైద్య సేవలు అందించాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని డాక్టర్ అప్పయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్ హెల్త్ అసిస్టెంట్ జంపయ్య ఏఎన్ఎం సరితలు పాల్గొన్నారు.

నాయకులు మనో నిబ్బరంతో ముందుకు సాగాలి: టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు రామచంద్రారావు

నవతెలంగాణ-గోవిందరావుపేట



తెలుగుదేశం పార్టీ నాయకులు మనో నిబ్బరంతో ముందుకు సాగాలి అని టిడిపి మహబూబాద్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు అన్నారు. శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలో ములుగు నియోజకవర్గ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర జిల్లా నాయకుల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రామచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ములుగు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ బలంగా ఉందని, దీనికి నిదర్శనంగా నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా కార్యకర్తలు,ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారని అన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులనుతయారు చెసే ఫ్యాక్టరీగా మారిందని ఎంతమంది నాయకులు తమ స్వార్థానికి పార్టీ మారిన,కార్యకర్తలు మనోధైర్యంతో ముందుకు నడుస్తున్నారని తెలిపారు.త్వరలో నాయకుల అభిప్రాయం మేరకు రాష్ట్ర పార్టీకి నివేదించి నియోజక ఇంచార్జ్ ను ప్రకటిస్తామని పేర్కొన్నారు.ఈ కారిక్రమంలో నర్సపేట కోఆర్డినేటర్ అడప నర్సింగరావు,పార్లమెంట్ పార్టీ ప్రదాన కార్యదర్శి సూర్యప్రకాశ్‌రావు,పార్లమెంట్ పార్టీ కా.కార్యదర్శి శివప్రసాద్,పార్లమెంట్ పార్టీ కార్యదర్శులుదేవానాయక్,దొంగరి రామనర్సయ్యలు, పార్లమెంట్ యువత అధ్యక్షులు నాగ రాకేశ్ , రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శివెంకట్రామయ్య , రాష్ట్రమహిళకార్యదర్శి, .ఉమమహేశ్వరి పార్లమెంట్ సంస్కృత విభాగం అధ్యక్షలు క్రిష్ణరావు, ఏటూరునాగారం ,కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షలు రమణ, గట్టిసుదాకర్, కుమార్, వల్లభనేని శ్రీనివాస్‌రావు, సుజీత్ ,రాంమూర్తి, ప్రశాంతి, వెంకటేశ్వర్ రావులు పాల్గొన్నారు.

తెలుగుదేశం తోనే ప్రజలకు సుపరిపాలన: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అనంతరెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలుగుదేశం పార్టీ తోనే ప్రజలకు సుపరిపాలన సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మొద్దులగూడెం పసర గ్రామాలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంపాల సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం తో పాటు విస్తత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అనంతరెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల సామాన్య ప్రజానీకానికి ఒరిగింది ఏమీ లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోని అభివృద్ధి జరిగిందని ఇప్పటివరకు రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేదని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపెడుతూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇప్పటికే ప్రజలు ఆ పార్టీ మోసపు ప్రచారాలను గుర్తించారని వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి నీ ప్రజల్లో మరోమరు వివరిస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. కష్టపడి పని చేస్తే పూర్వవైభవం తప్పకుండా వస్తుందన్న ఆశాభావాన్ని అనంతరెడ్డి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ములుగు నియోజకవర్గ అభ్యర్థి ధారావతు దేవా నాయక్, ములుగు నియోజకవర్గ మహిళా సభ్యురాలు వెన్నెల, మహబూబాబాద్ పార్లమెంటు బీసీ సెల్ నాయకులు ఎస్ రవీంద్ర చారి నియోజకవర్గ బీసీ నాయకులు కంచర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మల్లూరు హేమాచలానికి పోటెత్తిన యాత్రికులు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి ఆయాలయానికి శనివారం రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో యాత్రికులు తరలి వచ్చారు. బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పిటిసి బడే నాగజ్యోతి దంపతులు మరియు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేయగ ఆలయ అర్చకులు రాజశేఖర శర్మ, రాఘవాచార్యులు, ఈశ్వరచంద్ శర్మ, పవన్ కుమారాచార్యులు వారికి ఘన స్వాగతం పలికి, నామ, గోత్రాలతో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను బహుకరించారు. అనంతరం స్థల పురాణాన్ని, ఆలయ విశిష్టతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ, నాయకులు మోహన్ రావు, సమ్మయ్య, శ్రీనివాసచారి పాల్గొన్నారు.



కొమురం బీమ్ ఆశయాలు కొనసాగిద్దాం



నవతెలంగాణ -ములుగు (కన్నాయి గూడెం)

కొమురం బీమ్ ఆశయాలు కొనసాగిద్దమని తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు పులిశె బాలకృష్ణ పిలుపునిచ్చారు. కన్నాయిగూడెం మండలంతుపాకులగూడెం గ్రామంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ జిల్లా సీనియర్ నాయకులు పోడెం శోభన్ అధ్యక్షతన శనివారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅధితులుగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పులశే బాలకృష్ణ పాల్గొని కొమరం భీమ్, వర్ధంతి సభ సందర్భంగా కొమరం భీమ్, కు ఘనంగా నివాళు అర్పించి అనంతరం అయన మాట్లాడారు. కొమరం భీమ్ స్ఫూర్తితో మన చట్టాలను మనం కాపాడుకొనుటకు ఉద్యమాలు చెయ్యాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ, నాయకులు ఇర్ప కష్టారావు, గుండబోయిన రఘుపతి, పులశే వినోద్, పులశే రాంబాబు, గజిత్, సుజిత్, ఆలం వెంకటేష్, పోశెట్టి అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.




మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని హట్యాతండా గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు బానోత్ దేవేందర్ తల్లి మంగి,చంద్రు తండాలో బి.ఆర్.యస్ పార్టీ మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకన్న తాత చంద్రు నాయక్ లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు వెంకన్నను ,దేవేందర్‌ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారికి ఏ కష్టం వచ్చిన మంత్రి దయాకర్ రావు కాపాడుకుంటారని తెలిపారు. ఆమె వెంట జెడ్ పి టి సి పుస్కూరి శ్రీనివాసరావు, సర్పంచ్ గుగులోత్ వాలు నాయక్, ఎంపీటీసీ గుగులోతు వసంత, మాజీ జెడ్పిటిసి పార్వతి దేవా, మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పోశాల వెంకన్న గౌడ్ తదితరులు ఉన్నారు.

నాటు సారా పై దాడులు

నవతెలంగాణ-జఫర్ గడ్



మండలంలోని దుర్గా నాయక్ తండలో నాటు సారాయి తయారు చేస్తున్న , అమ్మకాలు జరుపుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం పాలకుర్తి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, దుర్గా నాయక్ చెందిన బాదావత్ దేవా, వద్ద 10 లీటర్ల నాటు సారాయి, 100 లీటర్ల బెల్లం పానకం, స్వాధీన పరుచుకుని, దేవాను అరెస్టు చేసి కేసు నమోదు చేసిన ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి .సంతోష్ రెడ్డి, తెలియజేశారు. దాడులలో సబ్ ఇన్స్పెక్టర్ కె ,పద్మ, సిబ్బంది సర్వర్, నవీన్, కుమార్, సుజాత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి సందేశం నవతరానికి స్ఫూర్తి


నవతెలంగాణ-పాలకుర్తి



రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి అందించిన సందేశ స్ఫూర్తి నవ తరానికి చైతన్య కాంతి అలాగే అయన జీవన అనుసరణ మనందరికి మహోన్నత మార్గం అని,వాటిని అందుకోని ముందుకు అడుగేసి ఆదర్శంగా నడవాలని సాహితీవేత్త డా.శంకరమంచి శ్యాంప్రసాద్ పేర్కోన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని శనివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మీడి గ్రామంలో గల మునులగుట్టపై ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి సాహితీవేతలు గ్రామ ప్రజలు పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి వల్మీడి దేవస్థాన చైర్మేన్ వీరమల్ల జైహింద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా శ్యాంప్రసాద్, చరిత్రకారుడు,విశిష్ట అతిథి కె.వి.జి.కె.ఆచార్యులు హాజరై పాల్గొని మాట్లాడారు. వారసత్వ సంపదగా అలరారుతున్న వల్మీడి గ్రామ వైభవాన్ని,వాల్మీకి మహర్షి స్ఫూర్తిని,రామాయణ సందేశాన్ని అందుకోని ఉత్తమ పౌరులుగా నడిచి బావితరాలకు వారి సందేశాన్ని అందించాల న్నారు. ఈకార్యక్రమంలోసర్పంచ్. కత్తిసైదులు,ఎం.పి.టి.సి.సభ్యులు , వాల్మీకి సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్ళ సోమనారాయణ,అర్చకులు కళ్యాణసుందరాచార్యులు, దేవస్థాన ధర్మకర్తలు,కేసారపు మల్లారెడ్డి,పర్వతి వెంకటయ్య,వాసురి బిక్షం,కొలుపుల సుధాకర్, వీరమల్ల దేవేందర్, పూజరిమధు,చిలకమారి సోమేశ్వర్, మారిపల్లి అంజయ్య గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాగజ్యోతి గెలుపుకై గ్రామ దేవతలకు బొడ్రాయి లకు పూజలు


నవతెలంగాణ-గోవిందరావుపేట



బి ఆర్ ఎస్ పార్టీ ములుగు అసెంబ్లీ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపును ఆకాంక్షిస్తూ ప్రతి గ్రామంలో గ్రామ దేవతలకు బొడ్రాయిలకు శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సాయికుమార్ మీడియాతో మాట్లాడుతూ మండల కమిటీ తీర్మానం మేరకు శనివారం 18 గ్రామ పంచాయతీల పరిధిలో ఆయా గ్రామాలలో ఉన్న గ్రామ దేవతలకు బొడ్రాయిలకు నాగజ్యోతి గెలుపును ఆకాంక్షిస్తూ పూజా కార్యక్రమాలు ఆయా గ్రామ కమిటీల అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఈ కార్యకమంలో గోవిందరావుపేట గ్రామ కమిటీ డాక్టర్ హేమాద్రి ఎన్ నరేందర్ జె రామారావు భూక్య దేవా తలసిల వెంకన్న సూరనేని శ్రీనివాసరావు ఎస్ రవీంద్రావు ఈ మోహన్ రెడ్డి జి ధర్మయ్య ఎన్ గాంధీ జి అజయ్ బి కోటయ్య ఇంద్రారెడ్డి కె రాంబాబు కే హరిబాబుచల్వాయి లో అధికార ప్రతినిధి బూరెటి మధు సర్పంచ్ ఈసం సమ్మయ్య బొల్లం ప్రసాద్ చల్వాయి గ్రామ రైతు కోఆర్డినేటర్ కే కష్టారెడ్డి సీనియర్ నాయకులు డి సంజీవ కనకయ్య జి ఎస్ రామ్ రెడ్డి జి శ్యామ్ వెంకన్న డి యాదయ్య ఏ శ్యామ్ పి రమేష్ ఆర్ సమ్మయ్య ఎం రవి జి చంద్రమౌళి ఎం సతీష్ కనకయ్య,బుస్సాపూర్ లో పాల్గొన్న నాయకులులి : సర్పంచ్ సింగం శ్రీలత ఈ సి చంద్రయ్య కే జీవన్ రెడ్డి బి సాంబయ్య బీ రవి కె సంజీవ బీ వెంకన్న బి కరుణాకర్ వి వాణి ఆనందం వి కళమ్మ పి రంజిత్ రెడ్డి బి అనూష తిరుపతమ్మ సుజాత రాధిక ఎస్ మున్వర్ అశోక్ బి రాం నగర్ పాల్గొన్న నాయకులులి గోవిందరావుపేట యూత్ అధ్యక్షులు జన్ను రాంబాబు ఎస్ కష్టారావు కొంపెల్లి హరిబాబు ఎస్ రాజేందర్,భరత్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు యూత్ కమిటీ నాయకులు సోషల్ మీడియా వారియర్స్ మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యువతకు బడే నాగచైతక్క గెలుపే లక్ష్యంగా పూజలు చేశారు.

జ్యోతక్క విజయం కోసం భూలక్ష్మికీ పూజలు

నవతెలంగాణ-ములుగు



మండలంలోని భూపాల్ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి జ్యోతక్క విజయం కోసం భూపాల్ నగర్ గ్రామ ప్రజలు భూలక్ష్మికి పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ అదేశాల మేరకు శనివారం భూపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భూలక్ష్మి వద్ద బడే నాగజ్యోతి అఖండ విజయం సాధించాలని కోరుతూ కొబ్బరి కాయలు కొట్టి గ్రామంలో 100 ఓట్ల ఇంచార్జీలతో ప్రచారం ప్రారంభించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోలో పేదింటి మహిళకు నెలకు రూ. 3 వేలు వారి ఖాతాలో జమ చేయడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వెంట మేమున్నామంటూ మా ఓటు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికే అంటూ హామిలు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ్ ములుగు వైస్ ఎంపీపీ డిూర విజయలక్ష్మి విష్ణువర్ధన్ రెడ్డి,భూపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు, నక్క కుమార్ యాదవ్,ఉప సర్పంచ్ రాజు రెడ్డి,అల్వాల సురేష్,చిట్యాల వెంకన్న,గోదాల ప్రభాకర్ రెడ్డి,గోదాల రాజేందర్ రెడ్డి,కురి వేణు,గడ్డం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలే ఉద్యమ కేంద్రాలుగా మారాలి



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎం ఎస్ పి పర్వతగిరి మండల ఇంచార్జి జిల్లా ధర్మయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్, ఎంఎస్‌పి వర్ధన్నపేట నియోజకవర్గ ఇంఛార్జి మాసాని గోపాల్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కొరకై వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని నవంబర్ 18 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరుగు మాదిగల విశ్వరూప మహసభకు ప్రతి మాదిగ మరియు ఉపకులాల ప్రజల్ని చైతన్యవంతం చేసి గ్రామాలనే ఉద్యమ కేంద్రాలుగా మార్చి పార్టీలకు అతీతంగా జాతి బిడ్డలుగా చైతన్యవంతమై ప్రతి ఒక్కర్ని ఇంటికి తాళాలు వేసి మన బిడ్డల భవిష్యత్తు కొరకై ఉద్యమించాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల రమేష్,ఆ సంఘం నాయకులు ఆబర్ల వంశీ, చిర్ర సుమన్, సంకినేని అనిల్, జిల్లా సందీప్, పసుల బన్నీ, లింగాల జానీ, బొట్ల రఘు, బరిగెల నవీన్ దుబ్బర చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలల అక్రమ రవాణా చట్టరీత్యా నేరం

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రాం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మానవ, బాలల అక్రమ రవాణా చట్టరీత్య నేరమని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ నేర నిరోధక విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రాం అన్నారు. మండలంలోని పెగడపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ఎఫ్ఎం సాంఘీక సేవా సమితి మండల కోఆర్డినేటర్ ఇసంపెల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం శోభారాణి అధ్యక్షతన జరిగిన మానవ, బాలల అక్రమ రవాణాపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవ మరియు బాలల అక్రమ రవాణా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. చాలా నేరాలు వ్యభిచార నిమిత్తం, బిక్షాటన నిమిత్తం, సంఘ విద్రోహ శక్తులుగా మార్చడానికి వీరితో వ్యాపారం చేసి లాభార్జన చేయడం కొరకు ట్రాఫికర్లు వీరిని ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి తరలిస్తున్నారని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. అలాగే బాల్య వివాహాలు, బాల కార్మికులు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, సెక్సువల్ హరాస్మెంట్, లాంగిక వేధింపులు, గృహహింస లాంటివి జరిగినప్పుడు ఉచిత ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ సెంటర్ల నెంబర్లు 100, 112, 1098, 181, 1930లకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ శ్రీనివాసు, షీ టీం శ్రీనివాస్ లక్ష్మి, అసురుద్దీన్, సఖి వన్ స్టాప్ 181 హరిత, వినీల, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సుమలత, అంగన్‌వాడీ టీచర్స్, ఉపాధ్యాయులతో పాటు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సభ విజయవంతానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

శుక్రవారం జరిగిన ఆరూరి ప్రజా ఆశీర్వాద సభ విజయవంతానికి సహకరించిన ప్రజలకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ సూచించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌కు వచ్చే నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించే దిశగా కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మెన్ జక్కు రమేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు భగవాన్‌రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రోహిణిలో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని రోహిణి ఆసుపత్రిలో వైద్యాధికారి జీవి.రమణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటి అధ్వర్యంలో వైద్యాధికారి రమణారెడ్డి ప్రారంభించారు. ఉచిత వైద్య శి బిరానికి 425 మంది రోగులు హాజరు కాగా వారిని పరీక్షించారు. ఆరోగ్యశ్రీ సౌకర్యంతో రోగులకు ఉచితకంటి ఆపరేషన్ 120 సూచించినట్లు చెప్పారు. వైద్య పరీక్షల అనంతరం పలువురికి కంటి అద్దాలు, మందులను, చుక్కల మం దులను పంపిణీ చేసినట్లు రమణారెడ్డి చెప్పారు.రమణారెడ్డి మాట్లాడుతూ ఇక నుంచి ప్రతినెల ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పరిసర మండలాల గ్రామ గ్రామాల ప్రజలు సద్వినియోగం చే సుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జివి రమణ రెడ్డి, డాక్టర్ సిం ధుజ, సిబ్బంది అశోక్, మహేందర్, అంశల్, సతీష్, అజయ్, లక్ష్మారెడ్డి సుధా కర్‌రెడ్డి రవి కనకరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరానికి సూరిపల్లి, నెక్కొండ సొసైటీ చైర్మన్లు గంట దామోదర్‌రెడ్డి, మారం రాము, అబ్దుల్ నబి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి పాలేరుగా పనిచేస్తా : జీఎస్ఆర్



నవతెలంగాణ-రేగొండ

ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే ఐదేళ్లు పాలేరుగా అంకితభావంతో పనిచేస్తానని భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్రసత్యనారాయణ అన్నారు. మండలంలోని దామరంచపల్లి జూబ్లీ నగర్, కనిప ర్తి, తిరుమలగిరి దుంపిల్లపల్లి లింగాల, పొనగండ్ల, దమ్మన్నపేట గ్రామాల నుండి శనివారం బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి గండ్ర సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండుకప్పి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ పాలేరుగా పనిచేస్తానన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ హయాంలో 72 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్‌రెడ్డి, పిసిసి సభ్యులు చల్లూరిమధు, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, నాయకులు గుటోజు కిష్టయ్య, వీరేందర్, క్యాతం సాంబమూర్తి, రామారావు, కొలెపాక సాంబయ్య, మేకలబిక్షపతి, సదానందం, మోటే కిరణ్, బోయిని వినోద్ రవీందర్ రమణారెడ్డి ప్రసంగి, నరహరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్య నారాయణరావు చేపడుతున్న ప్రజా దీవెన యాత్రలో చేరికల జోరు కొనసాగుతోంది. శనివారం, భూపాల పల్లి మండల వైస్ ఎంపీపీ సముద్రాల దీపారాణి శ్రీని వాస్ దంపతులు శనివారం హస్తం గూటికి చేరుకు న్నారు. అదేవిధంగా కమలాపూర్ గ్రామ బీజేపీ మాజీ ఎంపీటీసీ రేగళ్ల భాగ్యలక్ష్మి సదానందం దంపతులు కూడా కాంగ్రెస్ లో చేరారు. వీరితో పాటు కమలాపూర్ మాజీ సర్పంచ్ గుండు సమ్మయ్య, ది కాకతీయ లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్ చంద్ నాయక్ తోపాటు కమలాపురం గ్రామం నుండి సుమారు 150 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ 27వ వార్డ్ జవహర్‌నగర్ కాలనీ సినియర్ నాయకలు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్య నారాయణ రావు కండువాలు కప్పి కాంగ్రెస్ లో కి ఆహ్వానించారు. ఈ చేరికల కార్యక్ర మంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావతి దేవన్, కమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ తోట సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామినేని రవీందర్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

మల్హర్ రావు : కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం గడపగడపకు ఆరు గ్యారంటీ కార్డులు పంపిణీ చేశారు.ముందుగా వేంకటేశ్వర ఆలయంలో మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీదర్ బాబు భారీ మెజార్టీతో గెలువాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్పుడు కట్టిన ప్రాజెక్టులకు ఎలాంటి సమస్యలు రాలే దని, కానీ ఐదేళ్ల కిందట కెసిఆర్ మానస పుత్రిక కాలే శ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోవడం టిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యపు పాలనకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమం లో జెడ్పిటిసి అయిత కోమల,సింగిల్ విం డో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,ఉప సర్పంచ్ చెంద్ర య్య, నాయ కులు కేశారపు చెంద్రయ్య,బండి స్వామి, సారయ్య, సుధాకర్,ప్రభాకర్,మదు,సమ్మయ్య పాల్గొన్నారు.

మహాదేవపూర్ : పలిమెల మండలఎంఆర్ పీ ఎస్ అధికార ప్రతినిధి జిల్లెళ్ళ నాగరాజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంథనిలో ఎఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు సమక్షంలోశనివారం సూరారం చెందిన బీఆర్ ఎస్ నాయకులు100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్య క్షులు చల్ల రమేష్ రెడ్డి,ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాప్ రెడ్డి, మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆస్రార్ ఖురేషి, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తేష్, సీనియర్ నాయకులు రత్న మహేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య, సొహైల్, వామన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు : మాజీ ఎమ్మెల్సీ మాధవరావు



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఎన్నికల సమయంలో అధికార దాహం కోసం దళారు నాయకుల మాయ మాటలు నమ్మిఎవరు మోస పోవద్దని మాజీ ఎమ్మెల్సీ మాధవరావు, బిజెపి నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి అధ్యక్షతన జరిగిన బూతు,మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సొమ్ము కేంద్రానిదైతే బిఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తుందని మండి పడ్డారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బిసి నాయకుణ్ణి ముఖ్యమంత్రి చేస్తామని అధిష్టానం ప్రకటించిందని తెలిపారు.గత ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని మాయ మాటలు చెప్పిన కేసీఆర్ అధికారం వచ్చిన తరువాత దళితున్ని ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగించిన బిఆర్ ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పదవి కోసం పార్టీలు మారే నాయకుల మాటలు నమ్మద్దని కోరారు.గత రెండు ప్రభుత్వాలు అధికారంలో ఉన్నపుడు దేశం, రాష్ట్రం అభివద్ధి చెందలేదన్నారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కన్నం యుగంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామ చంద్రారెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి,నాయకులు నాగపురి రాజ మౌళి గౌడ్,సత్యపాల్ రెడ్డి,వెన్నం పల్లి పాపయ్య, చాడ రఘునాథరెడ్డి, దొంగల రాజయ్య, బండారి శ్రీనివాస్,బండారి రవీందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గీసుగొండ

ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇంచార్జీ మంద రాజుమాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎలుకుర్తి హవేలీలో ఇనుముల పూర్ణ య్యమాదిగ, వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షు లు ఆ ధ్వర్యంలో ముఖ్యఅతిథులు ఎంఎస్పి వ రంగల్ జిల్లా ఇన్చార్జి మంద రాజుమాదిగ, మాట్లాడుతూ మాదిగల విశ్వరూప మ హాసభకు రాబోతున్న భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మో డీకి మాదిగల చిరకాల కోరిక, 30 ఏళ్ల ఆకాంక్ష, ఎస్సీ వర్గీ కరణ రిజర్వేషన్ల మీద ప్రకటన చేయాలని, నరేంద్ర మోడీ ముందు మన మాదిగల శక్తి చూపించాలన్నారు. ఈ సందర్భంగా విశ్వరూప మహాసభ ఆహ్వాన కరపత్రికను ఆవి ష్కరించారు. మాదిగల విశ్వరూ పం మహాసభను లక్షలాది మం దితో విజయవంతం చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో చాతాళ్ళ రమేష్, ఎమ్మార్పీఎస్ యువసేన వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు మంద ప్రభాకర్, మంద రమేష్,గొర్రె రాజు, మంద మధు,మంద వికాస్, మనోజ్ , రాజబాబు, నాని, చరణ్, పవన్ కళ్యాణ్, విజ్ఞాన్, విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

6వ డివిజన్లో దాస్యం రేవతి ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఈరోజు 6వ డివిజన్లో దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి రేవతి భాస్కర్ ఇంటింటి ప్రచారంలో భాగంగా స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు-శ్రీవాణి గార్లతో కలిసి డివిజన్లోని పలు కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ప్రచారంలో భాగంగా గత గడిచిన 10 సంవత్సరాలలో ఏ విధంగా అభివృద్ధి చెందిం దో అన్నిరంగాల్లో సంక్షేమ పథకాలు ఏవిధంగా అందించారో ప్రజలకు వివరిస్తూ మరోసారి కారు గుర్తుకే ఓటు వేసి దాస్యంవినయ్ భాస్కర్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు.

ఈర్ల సిద్ధార్థకు ఘన సన్మానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఈర్ల సిద్ధార్థను శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల హర్యానా రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి షటిల్ పోటీల్లో సిద్ధార్థ పాల్గొని బంగారు పతకాన్ని సాధించిన సందర్భంగా శనివారం ఎంఎస్పి వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ఈర్ల కుమార్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దండోరా తొలి ఉద్యమ నేత బొడ్డు దయాకర్ మాదిగ, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్, స్థానిక 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పటి సులోచన సారయ్య లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టిన సిద్ధార్థ జాతీయస్థాయిలోరాణించడం అభినందనీయమని, భవిష్య త్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

అనంతరం సన్మాన గ్రహీత ఈర్ల సిద్ధార్థ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సహకారం వల్లే తాను జాతీయస్థాయిలో బంగారు పతకాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 14వ డివిజన్ అధ్యక్షుడు ముదుసు నరసింహ, ఎంఆర్పిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, ఎంఎస్పీ వరంగల్ మండల అధ్యక్షులు గంగారపు మల్లన్న మాదిగ, జిల్లా నేతలు అక్కనికుంటే వెంకటస్వామి, రాజరాపు బిక్షపతి, గబ్బేట సుధాకర్, సిలువేరు ఆశీర్వాదం, బిఆర్ఎస్ సీనియర్ నేతలు గంద్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, ఎన్టీఆర్ నగర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర్ల రాజేందర్, ఎన్టీఆర్ నగర్ అభివద్ధి కమిటీఅధ్యక్షులు పిట్ట నగేష్, జంగం రాజు, ఈర్ల రాజు, అర్మూర్ కుమార్, ల్యాదాల్ల బిక్షపతి, అంకెశ్వరపు సతీష్, చెరుకు హరిబాబు, ఉబిది సారంగం, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, బొజ్జ కిరణ్, కన్నూరి శేఖర్ మాదిగ, కవంపెల్లి రవి, కొమ్ము వినయ్, సారంగం, రాజబాబు, గుండు దినేష్, ఈర్ల బాలు, ఈర్ల హరినాథ్, జన్ను దయాకర్, ఈర్ల శ్రీనాథ్, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

31న టిఏఎస్ రాష్ట్రస్థాయి సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్రస్థాయి సమావేశం ఈ నెల 31న హైదరాబాద్లోని మియాపూర్ ప్రాంతంలో రాష్ట్ర కార్యాలయంలో ఉదయం 11 గంటలకు రాష్ట్రస్థాయి సమావేశం ప్రారంభమవుతుందని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రం లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు సమయపాలన పాటించి విధిగా సమావేశానికి హాజరు కాగలరని నరసయ్య కోరారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కొండా సురేఖకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖరారు కావడంతో శనివారం కాశిబుగ్గ జంక్షన్లో 19 వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం నుండి కొండా సురేఖను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

14వ డివిజన్లో...

వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కె ఆర్ నాగరాజు పేరు ఖరారు కావడంతో గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడుప మహేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎనుమాముల వ్యవసాయ మార్కెట్వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ (ఎం) నుంచి ఈదునూరి వెంకన్న బహిష్కరణ

నవతెలంగాణ-నర్సంపేట

సీపీఐ (ఎం) నుంచి నెక్కొండ మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్నను బహిష్కరిస్తున్నట్లు సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య తెలిపారు.పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వెంకన్నను బహిష్కరిస్తున్నామని ఇకపై సీపీఐ(ఎం)కు వెంకన్నకు ఎలాంటి సంబంధాలు లేవని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్గా జన్ను విజయకుమార్

నవతెలంగాణ-మహదేవపూర్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్గా రాజనీతి శాస్త్ర అధ్యాపకులు జన్ను విజయ్కుమార్ నియమితులయ్యారు. నూతనంగా ప్రిన్సిపాల్గా బాధ్యతలు స్వీకరించిన విజయ్కుమార్కు శనివారం డిగ్రీ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ నరసయ్య, అధ్యాపక బృందం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, వి రమేష్, డాక్టర్ రాజు డాక్టర్ రజిత, జి రమేష్, వి.పరశురాములు కే మున్నయ్య, జి రవీందర్ వేణుగోపాల్, జూనియర్ కళాశాల అధ్యాపక బృందం ప్రసాద్, సదాశివ్ సదానందం, రామారావు, సమ్మయ్య శ్వేత, రమాదేవి శివకుమార్ కరీం బి భాగ్యలక్ష్మి రవీందర్ వెంకటయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్కు షాక్... కాంగ్రెస్లో చేరిన ఎంపీపీ, జెడ్పీటీసీలు



నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలను అణిచివేస్తున్న నియంత చల్లా ధర్మారెడ్డి తో కలిసి పని చేయలేమని అన్నివర్గాలకు న్యాయం చేసే రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఎంపీపీ మార్క సుమలత రజినీకర్గౌడ్ , జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు గౌడ్ అన్నారు . శనివారం రాత్రి ఆత్మకూరు ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు గౌడ్, మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు అర్షం వరుణ్గాంధీతో పాటు పలువురు టిఆర్ఎస్ నేతలు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పరకాల నియోజకవర్గాన్ని దోచుకుంటున్నా చల్లా ధర్మారెడ్డి ని చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ జెండాను పరకాల గడ్డపై ఎగురవేయడమే లక్ష్యంగా పెట్టుకొని పార్టీలో చే రుతున్నామని తెలిపారు. దీనితో పరకాల నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీకి బీటల్బారి పునాదులు కూలుతున్నాయి అన్నారు. అన్ని మండలాల నుంచి ప్రజాప్రతినిధులు నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీకి వలసలు వస్తారని తెలిపారు. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గుండెల్లో రైలు పరిగెత్తుతాయి. పరకాల నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు నాయకులు కాంగ్రెస్ పార్టీకి వలసలు వస్తారని ప్రజా ప్రతినిధులు తెలిపారు.చల్లా ధర్మారెడ్డి తనస్వార్థం కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలను వాడుకుంటూ అడుగడుగున అవమానాల పరుస్తూ అణిచి వేస్తున్నారన్నారు. ఐదేళ్లకాలంలో ఇప్పటి వరకు ఒక్క పనిని కూడా తనకు ఇవ్వకుండా బినామీ పేర్లతో కాంటాక్ట్ చేసుకుంటూ దోచుకుంటున్నాడని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. చల్లా ధర్మారెడ్డికి బడుగు బలహీన వర్గాలు అంటే చిన్న చూపు ఆర్థికంగా ఎదగకుండా వనరులు లేకుండా చేస్తాడని ఆవేదన వ్యక్తం చేసారు .కేవలం తన కుటుంబ సభ్యులు బంధువులకు మాత్రమే బినామీ పేర్లతో కాంట్రాక్టులు ఇచ్చి నాసిరకము పనులు చేయించి భారీగా బిల్లులు స్వాహా చేయడమే ఆయన లక్ష్యమని జడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడైన అయిన నన్ను అడుగడుగున అవమాన లపరిచారని అర్షం వరుణ్ గాంధీ ఆవేదన వ్యక్తపరిచారు. చల్లా ధర్మారెడ్డికి దళితులంటే హీనంగా చూస్తాడని ఆయన అవమానాలు భరించలేకనే రేవూరి ప్రకాష్రెడ్డితో కలిసి పని చేసి పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామనే ధీమాతోనే పార్టీలో చేరుతున్నామని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అర్షం వరుణ్ గాంధీ తెలిపారు. నిజాయితీపరుడైన ఆత్మకూర్సర్పంచ్ పర్వతగిరి రాజును దొరఅనే అహంకారంతో రెండేళ్లుగా నానా ఇబ్బందులకు గురి చేశారని. ఇలాంటి నియంతను మళ్ళీ ఎన్నికల్లో గెలువనీయద్దనే పంతం తోటే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. ఎన్ని అడ్డంకులు సష్టించిన పరకాల నియోజకవర్గం నుంచి భారీగా ప్రజాప్రతినిధులు,నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వారందరినీ పరకాల గడ్డపై రేవంత్ రెడ్డి సమక్షంలోనే పార్టీలో కాంగ్రెస్ పార్టీలో చేర్పించి పరకాల లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ ప్రభుత్వంతోనే సాధ్యం : పెద్ది సుదర్శన్రెడ్డి



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, రాష్ట్ర ప్రజలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన మండలంలోని మంగళవారి పేట గ్రామానికి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి శనివారం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరాయి. పార్టీలో చేరిన వారిని పెద్ది కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో చెన్నబోయిన లింగయ్య, బత్తుల శ్రీను,బుర్క సారయ్య,కన్నెబోయిన రాజశేఖర్, పిల్లల కుమారస్వామి, నీరటి సారయ్య, వల్లమాల గణేష్ వర్మలు ఉన్నారు. ఆయన వెంట ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్రావు, సర్పంచ్ లావుడ్య రమేష్, గొంది నాగేశ్వర రావు, క్లస్టర్ భాద్యులు, సొసైటీ డైరెక్టర్ ఉన్నారు.

రోహిణిలో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని రోహిణి ఆసుపత్రిలో వైద్యాధికారి జీవి.రమణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పం దన లభించింది. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పె షాలిటి అధ్వర్యంలో వైద్యాధికారి రమణారెడ్డి ప్రారంభించారు. ఉచిత వైద్య శి బిరానికి 425 మంది రోగులు హాజరు కాగా వారిని పరీక్షించారు. ఆరోగ్యశ్రీ సౌకర్యంతో రోగులకు ఉచితకంటి ఆపరేషన్ 120 సూచించినట్లు చెప్పారు. వైద్య పరీక్షల అనం తరం పలువురికి కంటిఅద్దాలు, మందులను, చుక్కల మందులను పంపిణీ చేసినట్లు రమణారెడ్డి చెప్పారు.రమణారెడ్డి మాట్లాడుతూ ఇక నుంచి ప్రతినెల ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పరిసర మండలాల గ్రామాల ప్రజలు సద్వినియోగం చే సుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జివి రమణ రెడ్డి, డాక్టర్ సిం ధుజ, సిబ్బంది అశోక్, మహేందర్, అంశల్, సతీష్, అజయ్, లక్ష్మారెడ్డి సుధా కర్రెడ్డి రవి కనకరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరానికి సూరిపల్లి, నెక్కొండ సొసైటీ చైర్మన్లు గంట దామోదర్రెడ్డి,మారం రాము, అబ్దుల్ నబి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

నవతెలంగాణ-మట్టెవాడ

నిలబడి పని చేసి వాస్కులర్ డిసీజ్ బారిన పడ్డ వారికి ఉచిత వైద్య శిబిరం ఉపయోగకరంగా ఉంటుందని వాస్కులర్ డిసీజ్ వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని వరంగల్ ఎంజీఎం సూపర్డెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ అన్నారు. వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్, వాసవి హెల్పింగ్ హాండ్స్ బట్టల బజార్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న వాస్కులర్ డిసీజ్ కొరకు ఉచితంగా హైదరాబాద్ ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వారిచే పాపయ్యపేట చెమన్ వద్ద గల కీస్ హై స్కూల్ నందు ఉదయము 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచితంగా పరీక్షలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని వరంగల్ ఎంజీఎం సూపర్డెంట్ డాక్టర్ వి చంద్రశేఖర్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మం నిర్వహిస్తున్నందుకు ఈ సంస్థలను అభినందించారు. కార్యక్రమంలో మేనే జింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, కోఆర్డినేటర్ మోహన్ వారణాసి, ఆర్గనైజర్ శ్రవణ్, వాసవి హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

భద్రకాళి దేవాలయంలో నాయిని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మట్టెవాడ

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి శనివారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి దయతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలో ఆశీస్సులతో ఈ రోజు నేను పార్టీ బి-ఫారం తీసుకోబోతున్నాను. గత 37ఏళ్లుగా నిస్వార్థంగా పార్టీకి సేవచేస్తూ వచ్చాను. అందుకే నా కష్టాన్ని అర్థం చేసుకొని ప్రజల కు సేవ చేసేందుకు అవకాశం దక్కినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. గత 30 ఏళ్లుగా ప్రతిపక్ష పార్టీలు నాపై ఎన్ని కేసులు పెట్టిన నేను ఎప్పుడు భయపడ లేదని నాకు ధైర్యం ఇచ్చి నాకు తోడు ఉంది నాకు సహకరించినందుకు నేను ఎప్పుడు మీకు రుణ పడి ఉంటాను అని అన్నారు. ఎక్కడ నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ వస్తదో అని ప్రతిపక్ష పార్టీలకు భయం పట్టుకున్నది. అందుకే నిరాధారణమైన ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా నాపై అసత్య ప్రచారం చేస్తూవచ్చారు. నాపై ఉన్న ఆరోపణలు నిరూపిస్తే నేను రాజకీయాల నుండి తప్పుకుంట అని నిన్న పత్రికా విలేఖరుల సమావేశంలో నేను విసిరిన సవాలుకు ఎందుకు స్వీకరించలేదు ? ఇంతవరకు స్పందించలేదంటేనే అర్థమవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, సమద్, మాడిశెట్టి రాజ్ కుమార్, జి.శివప్రసాద్, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, మీర్జా అజీజుల్లా బేగ్, గుంటి స్వప్న తాళ్లపల్లి మేరీ, సాయి రామ్ యాదవ్, కొండా నాగరాజు, సత్తు రమేష్, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



డీసీపీని కలిసిన ఉత్సవ కమిటీ నాయకులు



నవతెలంగాణ-మట్టెవాడ

నరకాసుర వధ ఉత్సవాలు జరిపే నిర్వాహకులు ఎన్నికల కోడ్ ననుసరించి రాజకీయలకతీతంగా ఉత్సవములు నిర్వహించాలని వరంగల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బారి అన్నారు. నరకాసుర వధ ఉత్సవాలకు బందోబస్తు కల్పించాలని కోరుతూ శనివారం నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో డీసీపీ బారిని కలుసుకొని బొకే ఇచ్చి వినతిపత్రం అందజేసినారు. వచ్చే ల 11వ తేదీన నిర్వహించే నరకసురవధ కార్యక్రమానికి బందోబస్తు సమకూర్చాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు తెలియజేసిన ఆయన శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాజకీయాలకు అతీతంగా నరకాసుర వధ కార్యక్రమాన్ని జరుపుకోవాలని సూచించారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను భావితరానికి అందించాలనే సంకల్పంతో గత 20 ఏళ్లుగా నిర్వహిస్తున్న నరకాసుర వధ కార్యక్రమాన్ని దీపావళి పండుగ సందర్భంగా ఉర్సు గుట్ట కూడా మైదానంలో 70 అడుగుల నరకాసుర వధ విగ్రహాన్ని భారీ బాణా సంచాలతో దహనం చేసే కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విచ్చేస్తున్నందున ఈ కార్యక్రమానికి అనుమతిస్తూ అసంఘటిత కార్యక్రమాలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించవలసిందిగా డిసిపి బారి నీ కోరినట్లు కమిటీ అధ్యక్షులు మారుపల్లి రవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వనం కుమార్, మరుపల్ల గౌతమ్, మాటేటి శ్యామ్, వంగరి సురేష్, అన్న కుమారస్వామి, కుడికాల సాంబశివరావు, దూడ కొమురెల్లి, తవుటం నరసింహ, కొమ్ము రాజు తదితరులు ఉన్నారు.

రైతు పేరుతో రాజకీయం చేయడం సిగ్గుచేటు

నవతెలంగాణ-చెన్నారావుపేట

రైతుల పేరుతో బీఆర్ఎస్ పార్టీ రాజకీయం చేయడం సిగ్గుచేటని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ శనివారం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుబంధును అడ్డుకుంటుందని దుష్ప్రచారం చేయడం మానుకొని ఎన్నికల కమిషనర్ సూచించినట్లు నడుచుకోవాల్సిన బాధ్యత ప్రధాన రాజకీయ పార్టీలపై ఉంటుందని నవంబర్ 3 తేదీ కంటే ముందు దమ్ముంటే రైతుబంధు అందించాలని, లేదంటే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెంచిన రైతుబంధుతో రైతులకు అందిస్తుందని పేర్కొన్నారు. వరి వేస్తే ఉరి అని రైతులను భయభ్రాంతులకు గురి చేసింది ఎవరని? ఉచిత ఎరువులు అందిస్తామని చెప్పి రైతులను, ఇంటికొక ఉద్యోగంతో నిరుద్యోగులను మోసం చేసింది ఎవరని ప్రశ్నించారు. రుణమాఫీ చేస్తానని చెప్పి ఎన్నికలు వస్తున్నాయని సగం మంది రైతు లకు మాఫీ చేసి సగం మంది రైతులకు మొండి చెయ్యి చూపి, నిరుద్యోగ యు వతి యువకుల జీవితాలతో చెలగాటం ఆడింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా చీమల రాజు

నవతెలంగాణ-కాటారం



కాటాల మండలం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా చీమల రాజు ఎన్నికయ్యారు. మంథని ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి ఆదేశాల మేరకు చీమల రాజును నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు వేమునూరీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చీమల రాజు మాట్లాడుతూ తన నియమాకాన్ని సహకరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, శ్రీను బాబుకు ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మంథని శాసనసభ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పాటుపడుతానని తెలిపారు.

ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదీయండి

నవతెలంగాణ-శాయంపేట



నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓట్లకోసం వస్తే పార్టీలు మారిన వారిని, హామీలు విస్మరించిన వారిని నిలదీయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని సూర్యనాయక్ తండ, గంగిరేణిగూడెం, వసంతాపూర్, ప్రగతి సింగారం, రాజుపల్లి, సాధోని పల్లి, కాట్రపల్లి, నేరేడుపల్లి గ్రామాలలో శనివారం చేపట్టిన బిజెపి భరోసాయాత్రలో ఆమె పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని ప్రజలకు వివరిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందజేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేన్నంపల్లి పాపయ్య, పార్లమెంట్ కో కన్వీనర్ చాలా రఘునాథరెడ్డి, నాయకులు గడ్డం రమేష్, మొగిలి, రవికిరణ్, రమణారెడ్డి, మోహన్ రెడ్డి, రామకృష్ణ, రాజు, నాగరాజు, శ్రీకాంత్, శివ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ తరహాలో విద్యార్థులకు అపార్

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం హెచ్ఎం అచ్చ సుదర్శన్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అజెండాగా ఎస్ఏ-1 ఫలితాలపై, అపార్ చర్చించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తల్లిదండ్రులతో మాట్లా డుతూ ఆధార్ తరహాలో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం 17 అంకెలు ఉండే గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్పోరేట్ విద్యా సంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఇకపై ఆధార తరహా అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) అందుబాటులోకి రానున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, విద్యా వాలంటీర్లు బాబు రావు, పర్శవేనీ జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ నందిపాటి సంధ్య, ఎస్ఎంసి చైర్మన్ అమ్మ హారిక, ఐతఅర్పి రమేష్ అలాగే తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడం ఖాయం

నవతెలంగాణ-నడికూడ

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులకు సంబంధించి రెండవ జాబితాను శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విడుదల చేసింది. పరకాల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు రేగూరి ప్రకాష్ రెడ్డికి టికెట్ కేటాయించడం కాంగ్రెస్ క్యాడర్లో నూతన ఉత్తేజం వచ్చిందని కాంగ్రెస్ నడికూడ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రెగూరిని బుర్ర దేవేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అభిమానించేవారు ఎక్కువగా ఉన్నారని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే పై వ్యతిరేకతో ఉన్న వాళ్ళందరూ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఈ ఎన్నికల్లో రేగూరి ప్రకాష్ రెడ్డి రావడం చాలా సంతోషదాయకమని పరకాల నియోజకవర్గంలో అత్యధిక భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆరు పథకాలతో నేతల ప్రచారం షురూ

నవతెలంగాణ-కాటారం



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో అధికారంలోకి వస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రచారం షురూ చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రమైన గారేపల్లిలోని హనుమాన్ దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల కార్డుకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం సబ్ స్టేషన్ పల్లి పుట్ట మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన, ఆదరణతో ప్రజలు రానున్న కాలంలో సుభిక్షంగా ఉంటారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి. ప్రభాకర్ రెడ్డి అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండల పరిషత్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య అన్నారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాల కార్డును పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి. ప్రభాకర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య,పిసిసి మహిళా కార్యదర్శి అంగోతు సుగుణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు జాడి మహేశ్వరి , ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, , డిసిసి మహిళా కార్యదర్శి డాక్టర్ ఏలుబాక సుజాత, డిసిసి ఉపాధ్యక్షులు కుంభం స్వప్న, గద్దె సమ్మిరెడ్డి, చీమల వెంకటస్వామి సర్పంచులు మాజీ ఎంపీటీసీలు చీర్ల తిరుపతిరెడ్డి, అజ్మీరా రఘురాం, ఓం సింగ్, కొట్టే శ్రీశైలం, కొట్టే శ్రీహరి, గంగి రెడ్డి లచ్చిరెడ్డి, మద్ది నవీన్, చీమల రాజు, చీమల సత్యం, మాచర్ల రాజేందర్, గోనే శ్రీనివాస్, మంత్రి నరేష్, జాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-వేలేరు

మల్లికుదుర్ల సర్పంచ్ గోదల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, కుమ్మరిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను వివరిస్తూ ప్రచారం చేసారు. ఇన్ని సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను చుడాలని, స్టేషన్ఘన్పూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మల్లికుదుర్ల గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అభివీద్ధి జరగాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఎంపీటీసీ బాల్య వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు సురేష్ , మండల యూత్ కోశాధికారి భగవాన్ బొజ్జ సమ్మయ్య, మల్లారెడ్డి, రవీంద్రయాదవ్, రాజు, వీరస్వామి, ఆదాం, సాయి, సాంబయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టాలి : గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి హయంలో శాయంపేట మండలం అన్ని రంగాలలో అభివద్ధి చెందిందని, నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ఆభివద్ధికి పట్టం కట్టాలని పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన వడాల నరేందర్ రెడ్డి, పల్లెపాటి మల్లారెడ్డి ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మారపల్లి కట్టయ్య సందర్శించి వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.2వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు వీరన్న, బుచ్చిరెడ్డి, రమేష్, రాజేందర్, వరదరాజు, మార్కండేయ, సదానందం, రఘువర్మ, బిక్షపతి, రాజయ్య, పరమేష్, కుమార్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ

నవతెలంగాణ-నడికూడ

పరకాల నియోజకవర్గ కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘం జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ పాల్గొని 5 మండలాల కమిటీలు వేశారు. నడికూడ మండల అధ్యక్షుడిగా నారగోని రమేష్, ప్రధాన కార్యదర్శిగా మండ రాందాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సతీష్ గౌడ్, పులి సతీష్ గౌడ్, పబ్బ రవీందర్ గౌడ్, కార్యదర్శిగా మేటపోతుల శ్రీధర్ గౌడ్ లను ఏకగ్రీవ నియమించారు. ఈ కార్యక్రమంలోకేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బిక్షపతి, కాజీపేట మండలం అధ్యక్షుడు మోడం రాజేందర్, కమలాపూర్ మండల అధ్యక్షుడు మార్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కడియంను ఎమ్మెల్యేగా గెలిపించాలి

నవతెలంగాణ-వేలేరు



స్టేషన్ఘన్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని అధిక మెజార్టీతో గెలిపించాలని వేలేరు మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు, వేలేరు ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ నోటిని అదుపులో పెట్టుకోవాలని దొంగే దొంగదొంగా అన్నట్లుగా అభివృద్ధికి అడ్డుకాలేసిందే కాక నోరు ఉంది కదా అని అధికంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏమీ లేని నువ్వు ఒక ఉప సర్పంచ్ అయిన తర్వాత ఐటి కట్టే స్థాయికి ఎదిగినట్లు నువ్వే పలు సంధర్భాలలో చెపుతున్నావని, ఎలా ఎదిగావో, నీ సెటిల్మెంట్ల సంగతి మండల ప్రజలు గమనిస్తున్నార న్నా రు. పద్ధతి మార్చుకోపోతే బుద్ధిచెపుతామని, నీఅక్రమ సంపాదనతో పాటు అన్నింటికి సాక్షాలు ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జోగు ప్రసాద్, మాజీ కుడా డైరెక్టర్ బిల్లా యాదగిరి, నాయకులు భైరి శ్రీనివాస్ భూపతి రాజు, మఠం శ్రీశైలం, సంపత్, కోడూరి రవి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపుగా పెరిగిన చెట్లతో పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని జాతీయ రహదారి 365 రోడ్డు మార్గంలో డివైడర్ల మధ్యలో ఏర్పాటు చేసిన చెట్లు ఏపుగా పెరిగి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయని మండల ప్రజలు ఆరోపణల వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా ఏపుగా పెరిగిన చెట్లు ప్రయాణికులకు అడ్డుగా మారి రోడ్డు దాటే క్రమంలో, యూటర్న్ తీసుకునే క్రమంలో వాహనాలను అంచనా వేయడంలో విఫలమై ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతోమంది నిరాశ్రయులుగా మారారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా జాతీయ దారుల నిర్వాహకులు పట్టీ పట్టనట్టు ప్రవర్తించడం పై స్థానికులకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివైడర్ మధ్యలో నాటేచెట్లు ఆహ్లాదానికి ప్రకతి అందాలకి తావు ఇవ్వాలి కానీ ప్రయాణికులకు ముప్పుగా ఉండకూడదని స్థానికులు మనోభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇకనైనా జాతీయ రహదారుల అధికారులు, నిర్వాహకులు స్పందించి డివైడర్ మధ్యలో పెరిగిన చెట్లను నరికించి ప్రయాణికులకు అండగా నిలచి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుచున్నారు.

బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-రేగొండ

బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను, మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర అభిలాష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అభిలాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలు సైనికుల పని చేసి పార్టీ గెలుపుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, వైస్ ఎంపీపీ కుందూరు ఉమా విద్యాసాగర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, రైతుబంధు జిల్లా కో-ఆర్డినేటర్ హింగే మహేందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, గండ్ర యువసేన మండల అధ్యక్షులు గంజి రజినీకాంత్, నాయకులు సామల పాపిరెడ్డి, మైస బిక్షపతి, ప్రశాంత్‌రావు, మాడగని నరేష్, గౌస్ పాషా, తాజొద్దిన్, తడక శ్రీకాంత్ గౌడ్, సామల లింగ రెడ్డి, గొగుల చంద్ర రెడ్డి, దుంపేటి పోషలు, మ్యకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని బృహత్‌పల్లె ప్రకృతి వనం ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఎంజీఎస్ఆర్ఈజీఎస్ నిధుల కింద రాబోయే హరితహారం కార్యక్రమంలో గ్రామంలో ఎంపిక చేసిన ప్రదేశంలో మొక్కలు నాటించడంకి గాను ముందస్తు సన్నాహాల్లో భాగంగా నర్సరీ ఏర్పాటు చేయుటకు ఎంపిక చేసిన స్థలాన్ని, ల్యాండ్ లెవెలింగ్ పనులను ఎంపీడీవో రవీంద్రనాథ్ శనివారం పరిశీలించారు.రాబోయే హరితహారం కార్యక్రమంలో జూన్ 2024 మాసంలో గ్రామం మొక్కలు నాటుటకు గాను నర్సరీని ఏర్పాటు చేస్తున్నట్లు నర్సరీలో 11000 వివిధ రకాల అడవి జాతి, నీడనిచ్చే, గహములలో పెంచుటకు పండ్ల, పూల మొక్కలు పెంచబడును అని ఈ సందర్భంగా తెలిపినారు. వారి వెంట మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఉపాధి హామీ ఏపీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్ , ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక , తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ మేనిఫెస్టోను గడపగడపకు తీసుకువెళ్లాలి : పుట్టా

నవతెలంగాణ-మల్హర్ రావు



కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏండ్లుగా అధికారంలో ఉండి చేసింది శున్యమని,తనకు ఓటువేసి ఆశ్వీర్వదిస్తే,ఐదేళ్లుగా సేవలందిస్తానని బిఆర్ఎస్ మంథని బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కోరారు.మండల కేంద్రమైన తాడిచెర్లలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నికల భూపాలపల్లి జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహరినితో కలిసి ఆయన పాల్గొని ప్రసగించారు.కాంగ్రెస్ అనేక ఏండ్ల పరిపాలనలో ప్రజలకు చేసింది శూన్యమన్నారు.ఒక బీసీ బిడ్డగా ఈ స్థాయికి ఎదిగితే అనేక కుట్రలు, కుతంత్రాలు చేస్తూ రాజకీయ సమాధి చేసేందుకు ప్రయత్నాలు చెస్తున్నట్లుగా ఆరోపించారు.తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం విశ్వాసం ఉందని, ఎక్కడ చూసినా ఏ పెద్ద మనిషిని అడిగినా సీఎంకేసీఆర్ పెద్ద కొడుకు అని చెబుతున్నారే కానీ కాంగ్రెస్సోళ్ల గురించి మాట్లాడటం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీని, ప్రజల కోసమే పనిచేసే పార్టీని ఆయన గుర్తుచేశారు. ప్రజాసంక్షేమంకోసం పనిచేసే బీఆర్ఎస్‌పార్టీని ప్రజలు ఆదరించి అండగా నిలువాలన్నారు.బీఆర్ఎస్ పార్టీఎన్నికల మేనిఫెస్టోను గడపగడపకు తీసుకెల్లే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని, మన పథకాలకు మనమే గ్యారెంటీ అనిచెప్పుకోవాలని ఆయన సూచించారు. గొప్పగా ఆలోచన చేసి బారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అధికారంలోకి రాగానే కిషన్ రావు పల్లి నుంచి భూపాలపల్లి వరకు అటవిమార్గం గుండా రోడ్డు,పేద విద్యార్థుల చదువుల కోసం ఖర్చులు,నిరుపేద అడబిడ్డలకు సామూహిక వివాహాలు చేస్తామన్నారు.కాంగ్రెస్ వాళ్ల నోట్లకట్టల ప్రలోభాలకు గురికావవద్దని ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు.

అన్నా అంటే నేనున్నానే నాయకుడు పుట్ట :

జక్కు శ్రీహర్షిని

పేద ప్రజలు అన్నా అంటే నేనున్నాను అనే నాయకుడు పుట్ట మధుని భూపాలపల్లి జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిని అన్నారు..బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రజాసేవలో నిమగ్నమైన పుట్ట మధూకర్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని,నాలుగేండ్ల పాటు ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేశాడని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు తన సొంతంగా అనేక సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీపేస్టోలో పొందుపర్చిన ప్రతి పథకం దేశం గర్వించేలా ఉన్నాయని, ఎక్కడా ఇలాంటి పథకాలు అమలుచేయడం లేదని ఆమె వివరించారు. రాబోయేది రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మంథనిలో గులాబీ జెండాను ఎగురవేసి మదును బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్తయ్య ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, కొప్సన్ ఆయూబ్ ఖాన్, తాజాద్దీన్, యదగిరిరావు, మల్లేష్, సది పాల్గొన్నారు.

కారులో చేరికల జోష్... కండువాలు కప్పి పుట్ట ఆహ్వానం



నవతెలంగాణ-మల్హర్ రావు

మంథని నియోజకవర్గంలోని మల్హర్, మహాముత్తారం, కాటారం, మహాదేవపూర్, పలిమేల తో పాటు పలు మండలాల్లో ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీలో వలసలు కొనసాగు తున్నాయి. ఈ క్రమంలో శనివారం తాడిచెర్ల, పెద్ద తూండ్ల, చిన్నతూండ్ల, కొయ్యూర్, మల్లారం తదితర గ్రామాల్లో వలసల పరంపర కొనసాగింది. శనివారం తాడిచెర్లలో ముఖ్యకార్యకర్తల సమావేశం విస్తతంగా కొనసాగిన నేపథ్యంలో కారులో చేరికలు జోస్ కనిపించింది.ఇన్నాళ్ళ కాంగ్రెస్ లో అసమ్మతితో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు దాదాపు 200 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట గులాబీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిని, సర్పంచ్ సుంకరి సత్తయ్య ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, కొప్సన్ ఆయూబ్ ఖాన్, యూత్ అధ్యక్షుడు హరీష్,నాయకులు తాజొద్దీన్, యాదగిరిరావు, కోట రవి, మల్లేష్, సదానందం, సమ్మయ్య, మార్కు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు లేక వెలవెలబోయిన మండల సభ

మత్స్య అధికారి పై జెడ్పీటీసీ గరం గరం

నవతెలంగాణ-గీసుగొండ



సర్పంచ్‌ల గైర్హాజరుతో గీసుగొండ మండల సర్వసభ్య సమావేశం వెలవెలబోయింది.ఎంపీటీసీ, అధికారులతో సమీక్ష సాగింది. మండలసభ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీమగాని సౌజన్య అధ్యక్షతన నిర్వహించారు. వివిధ శాఖలకు అధికారులు వారి శాఖలకు సంంధించిన అభివృద్ధి పనులపై నివేదికలు చదివివినిపించారు. మత్స్యశాఖ అధికారి నరేష్ గైర్హాజరు కాగా తన కిందిస్థాయి అధికారిని పంపారు. తను మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 61 చెరువులో చేపపిల్లలు పోసామని అని అనగా అక్కడ వున్న జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు మధ్యలో కలిగించుకొని ఎక్కడ చెరువులో ఎప్పుడు పోశారు. చాప పిల్లలు పోసే సమయంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించారా అని అడిగి అధికారిపై మండిపడ్డారు,మీరే పోయి మీరే పోసారంటే ఎలా నమ్మాలని దీనిపై వివరణ కావాలని ఎంపిడివో కోరారు. ఎంపిడివో స్పందిస్తూ కలెక్టర్ నివేదిక పంపుతామన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఉదయం అల్పాహారం సాయంత్రం రాగి జావ మండలంలోని 10 పాఠశాలలో కొనసాగుతుందని,మిగితా పాఠశాలలకు రెండు, మూడు వారాల్లో మొదల వుతుందని అన్నారు. అల్పాహారం కోసం ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం 10.50 పైసలు ఖర్చు చేస్తుందని అన్నారు. గతంలో గీసుగొండ మండలం జిల్లాలో మూడవ స్థానంలో వుంది అని ఈసారి ప్రథమ స్థానం వచ్చేలా కృషిచేస్తానని అన్నారు. వ్యవసాయ అధికారి చెక్కుల గురించి వివరిస్తుండగా కొమ్మాల ఎంపీటీసీ గోపాల్ మాట్లాడుతూ పంట నష్టపరిహారం చెక్కులు వచ్చాక చనిపోయిన వారి పరిస్థితి ఏంటని అడగగా అధికారి స్పందిస్తూ చనిపోయిన వారి మరణ ధృవీకరణ పత్రం,వారి నామిని ఎవరో తెలియ పరిస్తే వారి పేరు మీద చెక్కులు అందజేస్తామని అన్నారు. ఉపాధి హామీ పథకం ఏపివో చంద్రకాంత్ మాట్లాడుతూ పండ్ల మొక్కలకు సబ్సిడీ వుందని అన్నారు. మినుగే తోటలు పెట్టేవారు 3 సంవత్సరాల అగ్రిమెంట్ వుంటేనే ప్రభుత్వ తరుపు సాయం అందుతుందని అన్నారు,సబ్సిడీ డ్రిప్ కావాలనుకున్న వారు ఆయనను సంప్రదించాలని అన్నారు,డ్రిప్ ఇంతకు ముందే పెట్టుకున్నవారు 5 సంవత్సరాలు పూర్తి అయితేనే మళ్ళీ తీసుకునే అవకాశం వుందని అన్నారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ ఉపాధి హామీ మెట్లకు పామాయిల్ మొక్కల పెంకంలో అవగాహన కల్పించాలని కోరారు. ఎంపిడివో వీరేశం మాట్లాడుతూ అధికారులు ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే చట్ట పరం అయిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు,కార్యదర్శులు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యేతో టీబీజీకేఎస్ సమావేశం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

ఆదివారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ముఖ్య నేతల సమావేశం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరుగుతుందని, కార్యక్రమంలో ముఖ్య నేతలంతా పాల్గొని విజయవంతం చేయాలని భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు బత్తుల వెంకటేష్ లు శనివారం కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానికఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డిలు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో సెంట్రల్, బ్రాంచ్ కమిటీ నాయకులు, పిట్ కమిటీ నాయకులు, టెంపుల్ కమిటీ నాయకులు, సేఫ్టీ కమిటీ, మైన్ కమిటీ నాయకులు, షిఫ్ట్ ఇన్చార్జులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

వాట్సాప్‌లో వ్యక్తిగత దూషణ చేసిన వ్యక్తిపై, గ్రూప్ అడ్మిన్ పై కేసు నమోదు

నవతెలంగాణ-గణపురం



వాట్సప్ గ్రూపులో వ్యక్తిగత దూషణలు చేసిన వ్యక్తిపై, గ్రూప్ అడ్మిన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెల్పూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి ఫిర్యాదు మేరకు చెల్పూర్ సమాచార గ్రూప్ అను వాట్సాప్ గ్రూప్‌లో వ్యక్తిగత దూషణలు కు సంబంధించిన అసభ్య పదజాలం తో కూడిన ఆడియో ను పోస్ట్ చేసినందుకు గాను ఎంజాల సురేష్ చెల్పూర్ సమాచార గ్రూపు అడ్మిన్ అయినా జెట్టి కనకరాజు ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందువల్ల మండలానికి సంబంధించినటువంటి వాట్సాప్ గ్రూపు లలో ఎవరైనా గానీ వ్యక్తిగత దూషణలు, శాంతి భద్రతలకు విగతం కలిగించే విధంగా మెసేజ్ ఆడియోలు, వీడియోలు పోస్ట్ చేసినట్లయితే వారి మీద మరియు గ్రూప్ అడ్మిన్ లపై చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు మండలం లోని వాట్సాప్ గ్రూప్‌ల మీద పోలీసుల ప్రత్యేక మైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.వాట్సాప్‌లో పోస్ట్‌చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మహర్షి వాల్మీకి జయంతోత్సవాలు పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్లలో శనివారం భూపాలపల్లి జిల్లా బోయ వాల్మీకి అధ్యక్షుడు మిణుగు నాగయ్య ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘము గొట్టం శ్రీనివాస్, గొట్టం సురేందర్, ఉత్తేజ్, రమేష్, నవీన్, మహర్షి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మీడియా కన్వీనర్‌గా ఇనుముల సతీష్

నవతెలంగాణ-మల్హర్‌రావు



అసెంబ్లీ ఎన్నికల కాంగ్రెస్ మీడియా మంథని డివిజన్ కన్వీనర్ గా ఇనుముల సతీష్‌ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఉత్తర్వులు జారీచేశారు.ఈ మేరకు శనివారం మంథనిలో ఎఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామకం ఉత్తర్వులు అందించారు. మంథని నియోజకవర్గంలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ని బలోపేతానికి కృషి చేయాలని కోరారు. తన నియామకానికి కషి చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్,యువ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, పార్టీ నాయకులకు ఇనుముల సతీష్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. మహాదేవ పూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యువకులు, కార్యకర్తలు సుమారు 20 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువా కప్పి భీఆర్ ఎస్ పార్టీ లోకి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాషాయం జెండా ఎగరడం ఖాయం



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని కో గీలవాయి గ్రామంలో బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే విజయ్ చందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామానికి ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు బిజెపికి బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు .కేంద్రంలోని ప్రధాని మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు మాత్రమే కనిపిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేసిన ఏఒక్క అభివృద్ధి పని సైతం గ్రామాల్లోలేదని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈసారి పరకాల గడ్డపై కాషాయం జెండా ఎగరడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొండి జితేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జంగిలి నాగరాజు ,మండల ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, బుచ్చిరెడ్డి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తిని అప్పగింత



నవతెలంగాణ-ఆత్మకూర్

మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని గమనించిన గ్రామపంచాయతీ ఉద్యోగులు కుటుంబ సభ్యులకు అప్పగించి ఔదార్యాన్ని చాటుకున్నారు. శనివారం ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి గ్రామానికి మంద ప్రకాష్ అనే వ్యక్తి కరీంనగర్ జిల్లా నుండి తెల్లవారుజామున నాగయ్యపల్లి గ్రామానికి చేరుకున్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు పారిశుధ్య పనులను చేస్తుండగా మతిస్థిమితం లేని వ్యక్తి అటు ఇటు తిరుగుతుండగా ఆయన చేష్టలను గమనించి గ్రామపంచాయతీకి తీసుకెళ్లి అక్కడ అతని సమాచారాన్ని సేకరించి కుటుంబ సభ్యులకు చేరవేసారు. అనంతరం సీఐ రవిరాజు సూచన మేరకు పోలీసుల సమక్షంలో కుటుంబ సభ్యులకు అప్పగించి గ్రామపంచాయతీ సర్పంచ్ మాదాసి రజిత రమేష్, సిబ్బంది కారోబార్ రాజు, సారంగం, సాంబయ్య ఔదార్యాన్ని చాటుకున్నారు. పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, గుండాల కట్టమల్లు ఉన్నారు.

ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

నవతెలంగాణ-ఆత్మకూర్

గౌడ కులస్తుల ఓట్లతో అందలేమెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేసిన ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతా కార్మికుల సొసైటీకి ఐదు ఎకరాల భూమిని, గౌడ బంధు, ద్విచక్ర వాహనాలు, గౌడ కార్పొరేషన్, 50 సంవత్సరాలు నిండిన గీతా కార్మికులందరికీ పింఛన్లు ఇస్తామని హామీలిచ్చి మోసం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో 35 వేల నుంచి 40 వేల వరకు గౌడ కులస్తుల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉండే పార్టీలకు ఓట్లు వేస్తామని టిఆర్ఎస్ను భూస్థాపితం చేస్తామన్నారు. ఇప్పటికే గౌడ్స్ అందరూ ఐక్యంగా గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కెసిఆర్ కేటీఆర్ ఎన్ని మాయ మాటలు చెప్పినా మోసపోయేందుకు గీత కార్మికులు సిద్ధంగా లేరన్నారు.

నేటి నుండి సామాజిక తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల క్రింద అక్టోబర్ 2021 మాసం నుండి మార్చ్ 2023 మాసం వరకు ఖర్చు చేసిన రూ.8 కోట్ల రూపాయలకు సంబంధించి నిధులకు సామాజిక తనిఖీ నిర్వహించడనకు ఆడిట్ బందము మహదేవపుర్ నకు వారు ఈనెల 30న సోమవారం నుండి గ్రామంలో షెడ్యూల్ ప్రకారం పర్యటించి చేపట్టిన పనులపై తనిఖీ నిర్వహిస్తారని ఎంపీడీవో .రవీందర్ నాథ్ శనివారం తెలిపారు.

భూపాలపల్లి ఎంసీపీఐ(యు) అభ్యర్థిగా అశ్రప్

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి శాసనసభ అభ్యర్థిగా బిఎల్ఎఫ్ బలపరిచిన ఎంసిపి ఐ (యు) అభ్యర్థిగా ఎండి.అస్రప్ ఉస్మాన్‌ను పార్టీ జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్‌ఓంకార్, పొలిట్‌బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, బీఎల్ఎఫ్ రా ష్ట్ర కార్యదర్శి నల్ల సూర్య ప్రకాష్ హైదరాబాదులో జరిగిన సమా వేశంలో శుక్రవారం ప్ర కటించారు.